మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :51 | మంగళవారం , 21 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

దేశ న్యాయవ్యవస్థలో ఒకే రోజు రెండు భిన్నమైన తీర్పులు వచ్చాయి. ఒక కేసులో మరణ శిక్ష ఇంకో కేసులో జీవితఖైదు. కానీ రెండు వేరు వేరు ఘటనలు. కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రెయినీ వైద్యురాలు హత్యాచారం కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌కు సిల్దా కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించింది. ఒక ట్రెయినీ వైద్యురాలపై అత్యాచారం చేసి హత్య చేస్తే కోర్టు కేవలం జీవిత ఖైదు విధించడం ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అదే సమయంలో 2022లో సంచలనం సృష్టించిన 23 ఏళ్ల రేడియాలజీ విద్యార్థి షారన్ రాజ్ హత్య కేసులో కేరళలోని తిరువనంతపురం న్యాయస్థానం షారన్ రాజ్ ప్రియురాలు గ్రీష్మకు మరణశిక్షను విధించింది. కేవలం జ్యోతిషుడు చెప్పాడని బాయ్ ఫ్రెండ్ కి జ్యూస్ లో విషయం కలిపి చంపిన యువతికి మరణ శిక్ష విధించింది తిరువనంతపురం కోర్టు. అత్యాచారం చేసి చంపిన ఘటనలో కేవలం జీవిత ఖైదు శిక్ష విధించడం పట్ల దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కరుడు గట్టిన నేరగాడికి జీవిత ఖైదు విధించడం పట్ల ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## కోల్‌కతా వైద్యురాలి కేసు.. నిందితుడు సంజయ్ రాయ్‌కు జీవిత ఖైదు



పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రెయినీ వైద్యురాలు హత్యాచారం కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌కు సిల్దా కోర్టు శిక్ష ఖరారు చేసింది. అతడికి జీవిత ఖైదు శిక్ష విధించింది. అతడు మరణించే వరకు జైల్లోనే ఉంచాలని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. అలాగే సంజయ్‌రాయ్‌కు రూ.50 వేల జరిమానా సైతం కోర్టు విధించింది. ఈ మేరకు సిల్దా కోర్టు సోమవారం తన తీర్పును వెలువరించింది. గతేడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్ జీ కర్ ఆసుపత్రిలో విధులకు హాజరైన ట్రెయినీ వైద్యురాలు హత్యాచారానికి గురైన సంగతి తెలిసిందే.

ఆ మరునాడే.. ఆగస్టు 10వ తేదీన సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడిపై భారత న్యాయ సంహిత చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ తర్వాత ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేసింది. అందులోభాగంగా మొత్తం120 మంది సాక్షులను సీబీఐ విచారించింది. దీంతో భారత న్యాయసంహిత చట్టంలోని సెక్షన్లు 64, 66,103/1 కింద సంజయ్‌కు జీవిత ఖైదు విధించింది. ఇక బాధిత కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సీల్దా కోర్టు ఆదేశించింది.

2లో

### కోర్టు తీర్పు పట్ల సంతృప్తి చెందలేదు

**- మమతా బెనర్జీ**



దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు సీబీఐ కోర్టు జీవిత ఖైదు విధించింది. సీఎం మమతా బెనర్జీ దీనిపై స్పందించారు. సంజయ్ రాయ్‌కు కోర్టు విధించిన శిక్ష పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో ఆమె మాట్లాడారు. 'నేను సంతృప్తి చెందలేదు. మనమంతా మరణశిక్షను డిమాండ్ చేశాం. కానీ కోర్టు మరణించే వరకు జీవిత ఖైదు విధించింది' అని అన్నారు.

2లో

## బాయ్‌ఫ్రెండ్ మర్డర్ కేసులో యువతికి ఉరిశిక్ష



కేరళలో సంచలనం రేపిన బాయ్ ఫ్రెండ్ మర్డర్ కేసులో తిరువనంతపురం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితురాలు గ్రీష్మ.. తన బాయ్‌ఫ్రెండ్ షారోన్ రాజ్‌కు కూల్ డ్రింక్‌లో విషయం కలిపి ఉచ్చి హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులకు ఎట్టకేలకు శిక్ష ఖరారైంది. ప్రధాన నిందితురాలు గ్రీష్మాకు మరణశిక్ష విధిస్తూ నెయ్యట్టింకర అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఏఎం బషీరిన్ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో మూడో నిందితుడు, గ్రీష్మ మామ నిర్మలా కుమారన్ నాయర్‌కు కోర్టు మూడేళ్ల శిక్ష విధించింది. తుది వాదనలు విన్న కోర్టు వారిద్దరినీ దోషులుగా నిర్ధారించింది. ఈ కేసులో రెండో నిందితురాలిగా ఉన్న గ్రీష్మ తల్లిని సాక్ష్యాధారాలు లేకపోవడంతో కోర్టు వదిలేసింది. ఈ మేరకు కోర్టు శిక్షను ఖరారు చేసింది.

ఈ కేసులో వేగంగా దర్యాప్తు చేసినందుకు కేరళ పోలీసులను కోర్టు ప్రశంశించింది. కోర్టు 586 పేజీల తీర్పును ఈ సందర్భంగా వెలువరించింది. తనను ప్రేమించిన వ్యక్తిని నిందితురాలు మోసం చేసిందని, అది సమాజానికి మంచి సందేశం ఇవ్వబోదని కోర్టు పేర్కొంది. ఇది అరుదైన కేసని, అందువల్ల ఆమె వయస్సును పరిగణనలోకి తీసుకోలేమని మరణశిక్ష విధించినట్లు తీర్పు సందర్భంగా నెయ్యట్టింకర అదనపు సెషన్స్ కోర్టు వెల్లడించింది. తీర్పు విన్న తర్వాత గ్రీష్మా ఎలాంటి రియాక్షన్ లేకుండా కోర్టులో నిలబడి ఉన్నట్లు మీడియాలో కథనాలు వెల్లడిస్తున్నాయి.

2లో

## ఎమ్మెల్సీ కవిత ఫొటోలు మార్ఫింగ్..

### ఎంపీ అర్వింద్ పై సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు!

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మార్ఫింగ్ ఫొటోలు సోషల్ మీడియాలో దర్శనమివ్వడం సంచలనంగా మారింది. పసుపు బోర్డు విషయంలో బీజేపీ నిజామాబాద్ ఎంపీ అర్వింద్ సోషల్ మీడియా అకౌంట్ నుంచి ఈ ఫొటోలు షేర్ చేసినట్లు గుర్తించిన బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా మండిపడుతున్నారు. @AravindAnnaArmy అనే హ్యాండిల్‌తో పాటు దీని వెనకాల ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ జాగృతి మహిళా విభాగం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.



2లో

## లోకేశ్ డిప్యూటీ సీఎం

### టీడీపీ నేతలకు హైకమాండ్ వార్నింగ్

ఏపీ సీఎం చంద్రబాబు మైదుకూరు పర్యటన సందర్భంగా కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఏపీ మంత్రి, టీడీపీ యువనేత నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని ఆయన చేసిన వ్యాఖ్యలకు అనేక మంది టీడీపీ నేతలు మద్దతు తెలిపారు. ఈ ప్రతిపాదనను సమర్థిస్తున్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ ప్రకటించారు. టీడీపీ కార్యకర్తల్లో ధైర్యం నింపిన లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని డిమాండ్ చేయడంలో తప్పేంటని ప్రశ్నించారు మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్ఎన్ వర్మ. అటు లోకేశ్ డిప్యూటీ సీఎం మాత్రమే కాదు.. సీఎం కూడా కావాలనేది తన కోరికని అన్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు. సీఎం పదవి పవన్‌కు ఇచ్చినా స్వాగతిస్తానని తెలిపారు



2లో

## పీకినవ్ రేవంత్..?



2లో

కాంగ్రెస్ ప్రభుత్వం చాలా హామీలు ఇచ్చింది.. హామీల అమలు కోసం నిలదీస్తే మీకు జీతాలు ఇచ్చుడే ఎక్కువ అని ఉద్యోగులను బెదిరిస్తున్నారు. కేసీఆర్ అప్పులపాలు చేసిపోయారు అని చెబుతుండ్రు. ఈ తప్పుడు ప్రచారాన్ని, పనికిమాలిన వెధవ ప్రచారాన్ని తప్పికొట్టాల్సిన బాధ్యత మనపైనే ఉంది. వాళ్లు మాట్లాడే మాటలు పచ్చి బక్వాస్ మాటలు, బోగస్ మాటలు. ఎలా అంటే.. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మనకు అప్పజెప్పారు.

ఈ ఏడాది కాలంలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పు చేసి ఏ పీకినవ్ రేవంత్ రెడ్డి..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఒక కొత్త ఇటుక పెట్టినవా, ఒక కొత్త పైప్ లైన్ వేసినావా, ఒక కాలువ తవ్వినవా, ఒక కార్మికుడికి లాభం తెచ్చవా, ఒక ఆడబిడ్డకు రూ.2500 ఇచ్చావా, తులం బంగారం ఇచ్చవా..? ఏం పీకినవ్ సంవత్సరంలో అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు.

## పవన్ సీఎం



ఏపీ రాజకీయాలు ఒక్కసారిగా రసవత్తరంగా మారాయి. డిప్యూటీ సీఎం, సీఎం పదవి చుట్టూ ఏపీలో సరికొత్త రాజకీయం మొదలయ్యింది. ఓ వైపు టీడీపీ నేతలు.. మరో వైపు జనసేన నాయకులు ఈ అంశంపై కీలక వ్యాఖ్యలతో రాజకీయాలను రక్తికట్టిస్తున్నారు. ఏపీ మంత్రి నారా లోకేష్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని పలువురు టీడీపీ నేతలు కోరడం కొత్త చర్చకు తెరతీశాయి. అటు జనసేనకు చెందిన నేతలు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కొన్నేళ్లైనా ముఖ్యమంత్రిని చేయాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి జనసేన ఇన్ చార్జ్ కిరణ్ రాయల్ ఈ అంశంపై కీలకమైన వ్యాఖ్యలు చేశారు. తమ దృష్టిలో మెగా బ్రదర్స్ అంటే ముగ్గురు కాదు చంద్రబాబుతో కలిపి నలుగురు అనుకుంటున్నామని వ్యాఖ్యానించారు. లోకేష్ ను డిప్యూటీ పదవీలో చూడాలని టిడిపి కేడర్ కోరుకోవడంలో తప్పులేదన్నారు. అదే సమయంలో తాము పవన్ కల్యాణ్ ను సిఎంగా చూడాలని పదేళ్ళగా ఎదురుచూస్తున్నామని చెప్పారు. పవన్ సిఎం చూడాలని బడుగు బలహీన వర్గాలన్నీ కోరుకుంటున్నాయని వ్యాఖ్యానించారు.

2లో

## నేటిమాట

మన దేశంలో మనిషిని మనిషిలా చూసేది భూమి ఒకటే ఏ కులపోడు పండించినా పండుతుంది ఏ కులపోడు చనిపోయినా తనలోకి తీసుకోంటుంది



-మహాకవి శ్రీ శ్రీ


## గురు శిష్యుల కలయిక

తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణ మధ్య పెట్టుబడుల రేస్ మొదలైంది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దావోస్‌ను టార్గెట్ చేసుకున్నారు. తమ తమ రాష్ట్రాలకు పెట్టుబడులు ఆకర్షించడానికి పోటీపడుతున్నారు. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ రేవంత్ రెడ్డి జ్యూరిక్ చేరుకున్నారు.జ్యూరిక్ విమానాశ్రయంలో చంద్రబాబును రేవంత్ రెడ్డి కలిశారు. ఈ భేటీకి తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు హాజరయ్యారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది.





## రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరణ


PROCEEDINGS OF THE SUB-DIVISIONAL POLICE OFFICER : NALGONDA
Present : K.SHIVARAM REDDY
No. 5 /Mike/SDPO-N/2025 Dated : 20/1/2025
Read:- Application of Sri Bhonagiri Devendar, Nalgonda Town President, BRS, Nalgonda – Requested for grant of permission to conduct "Rythu Maha Dharna" with 1500 ryots at Clock Tower Center, Nalgonda Town on 21.1.2025 from 10 AM to 4 PM against the government policies towards farmers – Rejected – Orders – Issued.
Ref:- Application of Sri Bhonagiri Devendar, Dt.17/1/2025.
ORDER:
-o0o-
Sri Bhonagiri Devendar, Nalgonda Town President, BRS, Nalgonda submitted an application with a request to grant permission to conduct a programme as "Rythu Maha Dharna" with 1500 ryots at Clock Tower Center, Nalgonda Town on 21.01.2025 from 10.00 A.M. to 04.00 P.M. in protest against the Telangana Government for its failure to fulfill the promises given to the farmers at the time of last general elections. Further the applicant has mentioned that, Sri Kalvakuntla Tharaka Ramarao Former Minister & Working President of BRS, Telangana State will be taking part in the said protest programme as a Chief Guest. The applicant also requested to accord permission to use sound system during the said programme.
The applicant is ... permission to conduct the above ...

2లో

## నీళ్ల మంత్రి సొంత జిల్లాలోనే సాగు నీటికి కటకట

**- హరీష్ రావు**



సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కడం కాంగ్రెస్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత జిల్లాలోనే సాగు నీటికి కటకట ఏర్పడిందన్నారు.

2లో

# కోల్‌కతా వైద్యురాలి కేసు..

## నిందితుడు సంజయ్ రాయ్‌కు జీవిత ఖైదు

మొదటి పేజీ తరువాయి

ఈ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలంటూ దేశవ్యాప్తంగా వైద్యులంతా ఆందోళనకు దిగారు. ఇక పశ్చిమ బెంగాల్ వైద్యులు అయితే.. తమ ఆందోళనలను మరింత ఉధృతం చేశారు. ఆ క్రమంలో వైద్య సేవలు సైతం నిలిచిపోయాయి. దీంతో వారితో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కానీ వైద్యులు.. తమ డిమాండ్లను మమతా బెనర్జీ ముందు ఉంచారు.

కానీ వాటిలో కొన్నింటిని మాత్రమే ఆమె ఒప్పుకున్నారు. అనంతరం ప్రభుత్వం దిగి వచ్చి.. వైద్యులతో చర్చలు జరిపింది. అందుకు న్యాయం చేస్తామని.. అందుకు కొంత గడువు కొరింది. దీంతో వైద్యులు సానుకూలంగా స్పందించారు. కానీ ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చక పోవడంతో.. వైద్యులు మళ్లీ ఆందోళన బాట పట్టారు. మరోవైపు అత్యవసర సేవలకు ఎటువంటి అటంకం కలిగించమని వైద్యులు ప్రభుత్వానికి హామీ ఇచ్చారు.

ఇక ఈ హత్యాచార ఘటనపై ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్ సందీప్ ఘోష్ వెంటనే స్పందించారు. ఈ హత్యాచార ఘటనను ఆయన ఖండించారు. మృతురాలు తన కుమార్తెతో సమానమన్నారు. ఈ తరహా ఘటనలు భవిష్యత్తులో జరగకూడదని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆ కొద్ది రోజులకే ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ పదవికి రాజీనామా చేశారు. అయితే ఆ వెంటనే ఆయన్ని మరో మెడికల్ కాలేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమించింది.

ఇక ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్న సమయంలో సందీప్ ఘోష్ పై పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కోర్టు జోక్యం చేసుకొని.. ఆయనను విధుల నుంచి తప్పించాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం విధితమే. ఇక ఇదే తనను బలి పశువును చేశారంటూ నిందితుడు సంజయ్ రాయ్.. కోర్టుకు విన్నవించుకొన్నాడు. అంతేకాదు.. విధులకు హాజరైన ట్రైయినీ వైద్యురాలు.. రాత్రి 11.00 గంటల సమయంలో సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకొనేందుకు వెళ్లింది. ఆ ఉదయానికి ఆమె హత్యాచారానికి గురై విగత జీవిగా మారింది. అయితే సెమినార్ హాల్‌లో సీసీ టీవీ కెమెరాలు లేకపోవడం గమనార్హం.

# పవన్ సీఎం

మొదటి పేజీ తరువాయి

సీఎం, డిప్యూటీ సీఎం పదవుల విషయంలో ఎన్నికల ముందు అధినేతలు ఎలాంటి ఒప్పందంతో ఎన్నికలకు వెళ్ళారో అదే కొనగిస్తే మంచిదని కిరణ్ రాయల్ అన్నారు. అనవసరంగా వైసిపి నేతల మాటలకు ఊపిరి పోయకండిని సూచించారు. వైసీపీలో కొంతమంది జేబులో మైకులు వేసుకొని తిరుగుతున్నారు.. వాళ్లకు అవకాశము ఇవ్వవద్దు అన్నారు. పేర్ని నాని, రోజా జేబులో మైకులు వేసుకొని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంపై రెండు రోజులుగా డ్రోన్ కెమెరాలు తిరుగడంపై కిరణ్ రాయల్ స్పందించారు. డ్రోన్ కెమెరాలపై 5 మంది అధికారులతో పర్యవేక్షణ కమిటీ వేశారని గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ దేశానికి కావలసిన నాయకుడు..అందుకే ఆయనకు భద్రత పెంచాలని కోరారు.

### నారా లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి.. హెూం మంత్రి అనిత కీలక వ్యాఖ్యలు

కాగా లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి ఎపిసోడ్‌పై హెూం మంత్రి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. అంతా దైవేచ్ఛ.. లోకేష్‌కు రాసిపెట్టి ఉందేమో.. చూద్దామని అన్నారు. నుదుటి మీద రాసిపెట్టింది ఎవరూ తీయలేరని వ్యాఖ్యానించారు.

### డిప్యూటీ సీఎం చర్చ మొదలైయ్యింది ఇలా..

టీడీపీలోని కీలక నేతలు నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలంటూ గళమెత్తుతుండడం ఇంట్రస్టింగ్‌గా మారుతోంది. ఇంతకీ.. లోకేష్‌కు డిప్యూటీ సీఎం ఇవ్వాలనే డిమాండ్‌ను తెరపైకి తెచ్చిందెవరంటే..? సీఎం చంద్రబాబు కడప పర్యటనలో ఆ జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి చేసిన కామెంట్స్ హాట్‌టాపిక్‌గా మారాయి. ఏపీ రాజకీయాలతో పాటు కూటమి సర్కార్‌లోనూ చర్చనీయాంశం అవుతున్నాయి. యువతకు, తెలుగుదేశం పార్టీకి భరోసా ఇవ్వాలంటే లోకేష్‌ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలని అధినేత చంద్రబాబును శ్రీనివాసరెడ్డి కోరారు.

కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అలా కామెంట్స్ చేశారో లేదో.. ఆయన వ్యాఖ్యలకు టీడీపీలోని కీలక నేతలు కూడా మద్దతు తెలుపుతున్నారు. లోకేష్‌కు డిప్యూటీ సీఎం ఇవ్వాలని ఒక్కొక్కరుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేస్తే తప్పేంటి అన్నారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ.

మరోవైపు టీడీపీ నేతల కామెంట్స్‌కు మరో సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కూడా గొంతు కలిపారు. నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలంటూ సోమిరెడ్డి కూడా ట్వీట్ చేశారు. పార్టీలో మూడోతరం నాయకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో టీడీపీ నేతలు.. అధినేత చంద్రబాబుకు లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారని చెప్పారు. లోకేష్ నాయకత్వానికి ప్రజానీకం జైకొట్టిందని.. అందుకే.. ఆయన పేరును డిప్యూటీ సీఎం రేసులో పరిశీలించాలని కోరుతున్నట్లు ట్వీట్‌లో వివరించారు సోమిరెడ్డి.



### ఎమ్మెల్సీ కవిత ఫొటోలు మార్ఫింగ్.. ఎంపీ అర్వింద్ పై సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు!

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు సోమవారం నాడు మేడ్చల్ జిల్లా తెలంగాణ జాగృతి మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటర్ లలిత యాదవ్ ఆధ్వర్యంలో పలువురు సైబర్ క్రైమ్ పోలీసులను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందించారు. ఫోటోలు మార్ఫింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

ఒక రాజకీయ పార్టీ సంబంధించిన కీలక నాయకుడి ఆర్మీ అంటూ సోషల్ మీడియాలో విచ్చలవిడిగా అసత్య ప్రచారాలు చేస్తుండడమే కాకుండా ఫోటోను మార్ఫింగ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో జాగృతి నాయకులు వాసగొని శోభ గౌడ్, బండారి లావణ్య, స్వప్న రెడ్డి, సింగిరెడ్డి విమల రెడ్డి, శ్రీలత, మహేశ్వరి, రత్న, పెంటమ్మ, తదితరులు ఉన్నారు.



### కోర్టు తీర్పు పట్ల సంతృప్తి చెందలేదు - మమతా బెనర్జీ

మొదటిపేజీ తరువాయి

కాగా, గత ఏడాది ఆగస్ట్ 9న ఆర్జీ కర్ ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం కేసు దర్యాప్తును కోల్‌కతా పోలీసుల నుంచి బలవంతంగా తీసుకున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు. ఒకవేళ కోల్‌కతా పోలీసులు ఈ కేసు దర్యాప్తును కొనసాగించి ఉంటే నిందితుడికి మరణశిక్ష నిర్ధారించేవారని అన్నారు.

మరోవైపు సీబీఐ దర్యాప్తును మమతా బెనర్జీ ప్రశ్నించారు. 'వారు (సీబీఐ) దర్యాప్తు ఎలా నిర్వహించారో మాకు తెలియదు. రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేసిన ఇలాంటి అనేక కేసుల్లో మరణశిక్ష విధించారు. ఈ శిక్ష పట్ల నేను సంతృప్తి చెందలేదు. మరణశిక్షను డిమాండ్ చేస్తున్నాం. మాకు న్యాయం కావాలి' అని అన్నారు.

### లోకేష్ డిప్యూటీ సీఎం టీడీపీ నేతలకు హైకమాండ్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి

ఎవరికి ఏ పదవి ఇవ్వాలో కూటమి పెద్దలు నిర్ణయిస్తారు. వైసీపీ నేతలు కూటమిలో చిచ్చుపెట్టాలని చూస్తున్నారంటూ విమర్శలు చేశారు. అయితే లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి వస్తుందా.. లేదా.. అనేది అంతా దైవేచ్ఛ అన్నారు హెూం మంత్రి అనిత. నుదుటి మీద రాసిపెట్టింది ఎవరూ తీయలేరన్నారు.

టీడీపీ నేతల వ్యాఖ్యలపై జనసేన నేత కిరణ్ రాయల్ స్పందించారు. లోకేష్‌ను డిప్యూటీ సీఎంగా చూడాలని టీడీపీ క్యాడర్ కోరుకోవడంలో తప్పులేదు, కానీ.. పవన్‌ను సీఎంగా చూడాలని పదేళ్లుగా జసేనన కార్యకర్తలు కూడా ఎదురుచూస్తున్నారని అన్నారు. కోరికలు అందరికీ ఉంటాయి. కానీ కూటమిలో ఉన్నామనే విషయాన్ని మర్చిపోయి వేరే పార్టీకి అవకాశం ఇచ్చేలా ప్రవర్తించకూడదన్నారు. మంత్రి లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలనే టీడీపీ నేతల వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీమంత్రి అంబటి రాంబాబు తనదైన శైలిలో స్పందించారు. ఆయనకు ప్రమోషన్ ఇవ్వడం కాదు.. కంట్రోల్ చేయాలని అమిత్‌షా చెప్పారని ఆరోపించారు. అయితే లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలనే ప్రతిపాదనపై టీడీపీ అధిష్టానం సీరియస్ అయ్యింది. నేతలు తమ వ్యక్తిగత అభిప్రాయాలు పార్టీపై రుద్దవద్దని హెచ్చరించింది. ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దని పార్టీ శ్రేణులకు సూచించింది. కూటమి నేతలు చర్చించుకున్నాకే నిర్ణయాలుంటాయని ప్రకటించింది. దీంతో ఏపీ రాజకీయాల్లో మొదలైన ఈ ప్రచారానికి తెరదించింది.



# పీకినవ్ రేవంత్..?

మొదటిపేజీ తరువాయి

మన రాష్ట్రం మీద ఉన్న అప్పు ఆనాడురూ. 72 వేల కోట్లు. తలసరి ఆదాయం రూ. లక్షా 14 వేలు. రూ. 369 కోట్లు రెవెన్యూ మిగులు ఉండే. మనం దిగిపోయినాడు.. తలసరి ఆదాయం రూ. 3 లక్షల 56 వేలకు తీసుకుపోయిండు కేసీఆర్. రెవెన్యూ మిగులు రూ. 5,944 కోట్లతో కాంగ్రెస్‌కు అప్పజెప్పాం. కేసీఆర్ సంపదను పెంచిండు. పాతబాకీలు కట్టుకుంటూ.. అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ.. చేసిన అప్పు మొత్తం 4 లక్షల 17 వేల కోట్లు. ఇది అప్పు కాదు పెట్టుబడి. అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులను కట్టిండు.. కాళేశ్వరం, పాలమూర రంగారెడ్డి, సీతారామ, దామరచర్ల విద్యుత్ కేంద్రం, మెడికల్ కాలేజీలు, రైతు వేదికలు నిర్మించి సంపదను సృష్టించిండు. కేసీఆర్ మన భవిష్యత్ కోసం పెట్టుబడి పెట్టిండు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీలన్నీ అమలు చేస్తామని భట్టి విక్రమార్కతో పాటు అందరూ మాట్లాడారు. కానీ చేసిందేమీ లేదు. రిటైర్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తలేరు. డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. పీఆర్సీకి దిక్కు లేదు. ఎప్పుడైనా మనం ఆస్తులు, అప్పులు చూడాలి. ఒక్క ఏడాదిలో రేవంత్ రెడ్డి ఒక లక్షా 40 వేల కోట్ల అప్పు చేసిండు. కేసీఆరేమో ఏడాదికి రూ. 40 వేల కోట్లు అప్పు చేసి అభివృద్ధి కోసం ఖర్చు పెట్టిండు. కానీ రేవంత్ రెడ్డి చేసిన లక్షా 40 వేల కోట్ల అప్పుతో.. కొత్త ఇటుక పెట్టావా.. కాల్వ తవ్వినావా.. రైతుబంధు పెంచావా.. 2500 ఇచ్చావా.. తులం బంగారం ఇచ్చావా.. స్కూటీ ఇచ్చావా.. మరి ఏం పీకినవ్ వన్ ఇయర్‌లో.. మరి లక్షా 40 వేల కోట్లు ఎక్కడ పోయాయి రేవంత్ రెడ్డి..? కేసీఆర్ సాగునీరు తెచ్చిండు, మంచినీరు మంచిగా చేసిండు. రోడ్లు బాగు చేసిండు. సంక్షేమం చేసిండు. కార్మికులను కర్షకులను మంచిగా చూసుకుండు. ఒక్కటి మాత్రం రేవంత్ చేసిండు.. ఢిల్లీకి మూటలు మాత్రం జోరుగా మోసిండు.. వేల వేల కోట్లు పంపి కుర్చీని కాపాడుకుంటున్నాడు అని కేటీఆర్ ఆరోపించారు.



# రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరణ

నల్లగొండలో రేపు కేటీఆర్ తలపెట్టిన రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో హైకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ధర్నా నిర్వహించి తీరుతామని స్పష్టం చేస్తున్నారు. గతంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వేదికగా ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టామని వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం అభ్యంతరం చెప్పడం సరికాదని మండిపడుతున్నారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడి కారణంగానే రైతు ధర్నాకు అనుమతి ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.

కేటీఆర్ అంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయమని ఈ సందర్భంగా బీఆర్ఎస్ ట్వీట్ చేసింది. రైతుల పక్షాన పోరాడుతున్నందుకు ఎందుకిన్ని ఆంక్షలు? అని ప్రశ్నించింది. ప్రజా పాలనలో ప్రతిపక్షాలకు నిరసన తెలిపే హక్కు లేదా? అంటూ ధ్వజమెత్తింది. అయితే.. ధర్నాకు అనుమతి లభించకుంటే రేపటి నుంచి జరిగే గ్రామసభలనే నిరసన వేదికలుగా మారుస్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

### గతంలో ఓ సారి వాయిదా..

వాస్తవానికి ఈ నెల 12న నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ రైతు ధర్నా నిర్వహించడానికి సిద్ధమైంది. అయితే.. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణాలు, హైవేపై ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో వాయిదా వేసింది. పోలీసుల సూచనతోనే ఆ సమయంలో ధర్నాను బీఆర్ఎస్ వాయిదా వేసుకుంది. పండుగత తర్వాత ధర్నాను నిర్వహిస్తామని ప్రకటించింది. మళ్లీ ఈ నెల 21న నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# ప్రజల ఆస్తులను అమ్మితే ఊరుకునేది లేదు : ఎమ్మెల్యే మాధవరం

కేపీహెచ్‌బీ కాలనీలో గుడి, బడి భూములను అమ్ముకునే పనులను కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలని, హౌసింగ్ బోర్డు లేఆవుట్ ప్రకారం కమ్యూనిటీ అవసరాల కోసం వదలిన 10 శాతం స్థలాలను ప్రజలకు చూపించాలి. ప్రజల ఆస్తులను అమ్మితే ఊరుకునేది లేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుహెచ్చరించారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీలోని గోవర్ధనగిరి కొండపై హౌసింగ్‌బోర్డు అధికారులు సీజ్ చేసిన వేణుగోపాల స్వామి కళ్యాణ మండపాన్ని, ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావులు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కేపీహెచ్‌బీ కాలనీలో 30 ఏండ్ల క్రితం నిర్మించిన వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపాన్ని హౌసింగ్ బోర్డు అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడం బాధకరమన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, సమాచారం కూడా లేకుండా, పంచనామా నిర్వహించకుండా కళ్యాణ మండపాన్ని సీజ్ చేశారని, దీంతో భక్తులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో ప్రభుత్వ పాఠశాల కోసం కేటాయించిన స్థలంలో బోర్డులు ఎందుకు పాతారో అర్థం కావడం లేదన్నారు.కాలనీ 5వ ఫేజ్ సమీపంలో చర్చి కోసం కేటాయించిన స్థలంలో కూడా హౌసింగ్ బోర్డు అధికారులు బోర్డులు పాతారన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో గుడి, బడి, చర్చీలు, ఇతర కమ్యూనిటీ అవసరాల కోసం వదలిన ఖాళీ స్థలాలను అమ్ముకునేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24న జరిగే వేలంపాటను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా, డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, శ్యామలరాజు, రాజేష్, పీఎల్ ప్రసాద్, సాయి, ఆయా కాలనీల బీఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# నీళ్ల మంత్రి సొంత జిల్లాలోనే సాగు నీటికి కటకట - హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రుల మాటలు కోటలు దాటితే.. ఆచరణ గడప దాటదంటూ ఎద్దేవా చేశారు. ఎక్స్ వేదికగా హరీష్ రావు స్పందిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, రైతన్నకు క'న్నీటి' గోసను తెచ్చిందంటూ మండిపడ్డారు.

పంట పొలాలకు నీళ్ల కోసం రోడ్లెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితిని కల్పించిందన్నారు. సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సొంత జిల్లా సూర్యపేటలోనే రైతుల పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. యాసంగి సాగునీటి విడుదల షెడ్యూల్ పేరిట కోట్ల ప్రజాధనం వెచ్చించి ప్రకటనలు ఇచ్చారని మండిపడ్డారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ -2 లో భాగంగా తుంగతుర్తి, సూర్యపేట, కోదాడ తదితర నియోజకవర్గాల్లోని 3,36,630 ఎకరాలకు సాగు నీటిని విడుదల చేస్తామని ప్రకటనల్లో పేర్కొన్నారన్నారు. ప్రచారం చేసుకున్నారు గానీ రైతన్నల పంట పొలాలకు నీళ్లు మాత్రం విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

" మీ ప్రభుత్వ మాటలు నమ్మి నాట్లు వేసిన రైతుల పరిస్థితి ఏం కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి" అంటూ ప్రశ్నించారు. నాట్ల దశలోనే సాగు నీటికి గోస పడితే, మున్ముందు సాగు నీరు నీటి సరఫరా ఎలా చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహా మంత్రుల మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటవు అని మరోసారి రుజువైందన్నారు. అద్భుతాలు చేస్తున్నట్లు భ్రమలు కల్పించడం మానేసి, ఇప్పటికైనా ఆచరణకు దిగాలని హితవుపలికారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయడం మానేసి పంట పొలాలకు నీళ్లు అందించాలని.. ఆందోళనలో ఉన్న రైతన్నకు దన్నుగా నిలవాలని హరీష్ రావు ట్వీట్ చేశారు.



# జేబీఎస్ వద్ద మెట్రో హబ్

మెట్రోరైలు రెండో దశలో భాగంగా జేబీఎస్ వద్ద మెట్రోరైల్ హబ్? ఏర్పాటు చేయబోతున్నట్లు హైదరాబాద్? ఎయిర్?పోర్ట్? మెట్రోరైలు సంస్థ (హెచ్ ఏఎంఎల్ ) వెల్లడించింది. మేడ్చల్?, శామీర్?పేట కారిడార్ల ప్రారంభ స్థానాన్ని జేబీఎస్? వద్ద ఏకీకృతం చేసి ప్రపంచ స్థాయి ఇంటిగ్రేటెడ్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం జేబీఎస్? పరిసరాల్లో రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖకు చెందిన సుమారు 30 ఎకరాల భూమిని సమీకరించవచ్చని హెచ్?ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎల్?రెడ్డి తెలిపారు. ప్రతిపాదిత మార్గంతో మేడ్చల్ నుంచి శంషాబాద్? విమానాశ్రయం వరకు 60కి.మీ సుదీర్ఘ మెట్రో కారిడార్ అవుతుందని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన మేడ్చల్, శామీర్?పేట మెట్లో మార్గాలను రూపొందించే కసరత్తులను అధికారులు మొదలెట్టారు. ప్యారడైజ్-మేడ్చల్?(23కి.మీ), జేబీఎస్-శామీర్?పేట(22 కి.మీ) ప్రతిపాదిత కారిడార్ల అలైన్?మెంట్? రూపొందించడంలో ఉన్న సాంకేతిక సవాళ్లను పరిష్కరించడానికి సీనియర్? ఇంజినీర్లు, సాంకేతిక సలహాదార్లతో కలిసి హెచ్?ఏఎంఎల్? ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు కారిడార్ల ఏర్పాటులో ఎదురవుతున్న కొన్ని సంక్లిష్ట అంశాలను గుర్తించారు.

- క్లిష్టమైన మలుపులు, బేగంపేట విమానాశ్రయం రన్‌వే తర్వాత భూగర్భంలో అలైన్‌మెంట్‌ను తీసుకుకెళ్లే ఆవశ్యకతను నివారించేలా, ప్రైవేటు ఆస్తుల సేకరణను వీలైనంత తగ్గించేలా ప్రత్యామ్నాయ మార్గాల లాభనష్టాలను అంచనా వేయాలని మెట్రో ఎండీ అధికారులకు సూచించారు.

- సొరంగం ద్వారా కాకుండా బోయిన్‌పల్లి రోడ్ (సరోజినీ పుల్లారెడ్డి బంగ్లా పక్కన) చివరన ఉన్న జాతీయ రహదారి జంక్షన్ వద్ద అలైన్‌మెంట్‌ను అనుసంధానించవచ్చని వివరించారు. అక్కడి నుంచి ఇప్పటికే విస్తరించిన జాతీయ రహదారి సర్వీస్ లేన్‌పై మెట్రో స్తంభాలను నిర్మించవచ్చని తెలిపారు. దీంతో మేడ్చల్ - జేబీస్-ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట-శంషాబాద్ విమానాశ్రయం వరకు 60 కి.మీ. సుదీర్ఘ మెట్రో కారిడార్ ఏర్పాటవుతుందని పేర్కొన్నారు.

- జేబీఎస్-శామీర్‌పేట మెట్రో మార్గం సికింద్రాబాద్ క్లబ్ సమీపంలో ప్రస్తుతమున్న మొదటి మెట్రో స్తంభం నుంచి డబుల్ ఎలివేటెడ్‌గా కరీంనగర్ రహదారిపై హెచ్ఎండీఏ నిర్మించబోయే ఎలివేటెడ్ కారిడార్‌గా నేరుగా పొడిగించవచ్చని ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు.

- స్టేషన్ స్థానాల నిర్ధారణ, వాటి సమీపంలో ఖాళీగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ, మెరుగైన పార్కింగ్, రక్షణ భూముల లభ్యత, ప్రయాణికులకు కల్పించే సౌకర్యాలను గుర్తించాలని ఆదేశించారు.



# కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తది

కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కార్మికుల కోసం ఎంతో చేశాడని ఇవాళ మీరు చెబుతుంటే.. ఇన్ని జేసిండా అని ఆశ్చర్యమేస్తుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్‌ను కేటీఆర్ ఆవిష్కరించి ప్రసంగించారు.

2014 జూన్ 2న కేసీఆర్ అధికారంలోకి వస్తే.. అదే నెల 21న హమాలీలను పిలిచి వారి సమస్యలపై మాట్లాడిండు. ఇలా హమాలీలతో భారతదేశంలో ఎవరూ లేకపోవచ్చు. ఐదేండ్లు సీఎం పదవి చేసినా వారి సమస్యలను తెలుసుకోని సీఎంలు ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చెమట చిందిస్తున్న కార్మికుల గురించి ఏ ముఖ్యమంత్రి కూడా పట్టించుకోలేదు. కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తది. క్రికెట్ మ్యాచ్‌కు కూర్చున్నట్టు కేసీఆర్ ప్రెస్ మీట్ల కోసం కరోనా సమయంలో కూర్చునేవారు. సార్ మాట వింటే ధైర్యం వస్తదని అనుకునే వారు చాలా మంది ఉండేవారు. ఆంధ్రాలో కూడా కేసీఆర్ మాటలను ఆసక్తిగా విన్న వారు ఉన్నారని కేటీఆర్ తెలిపారు.

కరోనా వచ్చినప్పుడు ఇండ్లలో ఉంటున్నారు.. కొందరు స్వగ్రామాలకు వెళ్లిపోతున్నారు. ఇక హైదరాబాద్‌లో రోడ్లు, బిల్డింగ్‌లో పని చేసే కార్మికులు ఉన్నారు. మన రాష్ట్రంలో దాదాపు 35 లక్షల మంది కార్మికులు.. దేశంలోని వివిధ ప్రాంతాల వారు ఉన్నారు. 90 శాతం మంది కార్మికులు బయటోళ్లు ఉన్నారు. ఇటుక బట్టీల వద్ద, హోటల్‌లో కార్మికులు ఇతర రాష్ట్రాల వారు ఉన్నారు. ఇలా 35 లక్షల మంది ఉన్నారని తేలింది. వాళ్లది నా రాష్ట్రం కాదు.. నాకు ఓట్లు వేసేటోళ్లు కాదని కేసీఆర్‌కు తెలుసు. కానీ మనసున్న ముఖ్యమంత్రి, కార్మికుల పక్షపాతి కాబట్టి.. వీళ్లు కార్మికులు కాదు.. మా రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అని కేసీఆర్ అన్నారు. మీ కష్టం గురించి ఆయనకు తెలుసు. అభివృద్ధిలో మీరు భాగస్వాములు.. రేషన్ కార్డు, ఓటర్ కార్డు లేకపోవచ్చు. అయినా కూడా వెయ్యి రూపాయాలు జేబులో పెట్టి.. అన్నం పెట్టి, ఉచితంగా రైళ్లో మీ ఇంటికాడ దింపేసి వస్తానని చెప్పిన ఒకే ఒక్క సీఎం కేసీఆర్. అది కేసీఆర్ నాయకత్వం.. కార్మికుల పట్ల ఉన్న ప్రేమ అని కేటీఆర్ తెలిపారు.

ముఖ్యమంత్రి అయ్యాకనే కేసీఆర్‌కు కార్మికులపై ప్రేమ రాలేదు. ఆనాడు కేంద్రంలో యూపీఏలో 2004లో చేరినప్పుడు కేసీఆర్‌కు ఓడరేవుల ఫోర్ట్ పోలియో ఇచ్చారు. ఆ ఫోర్ట్ పోలియే కావాలని డీఎంకే పంచాయితీ పెట్టింది. నేను ఈ పదవుల కోసం రాలేదు.. తెలంగాణ కోసం వచ్చామని, వారికి షిప్పింగ్ పోర్టపోలియో ఇవ్వాలని మన్మోహన్ సింగ్‌కు చెప్పిండు కేసీఆర్. 9 నెలల వరకు ఎలాంటి పదవి తీసుకోలేదు. ఆఖరికి పార్లమెంట్‌లో ప్రతిపక్ష బీజేపీ.. కేబినెట్‌లో ఫోర్ట్ పోలియో లేని మంత్రి ఉంటాడా..? అని మాట్లడితే మన్మోహన్ సింగ్.. కేసీఆర్‌ని పిలిచి ఫోర్ట్ పోలియో తీసుకోవాలంటే.. తెలంగాణ మీద ముందడుగు వేస్తే తీసుకుంటా అని చెప్పిండు. సరే అని చెప్పి.. ఏం ఫోర్ట్ పోలియో కావాలని అడిగారు. కార్మిక శాఖ ఏరికోరి తీసుకొని.. బీడీ కార్మికులకు నాడే దేశ వ్యాప్తంగా వేలాది ఇండ్లు మంజూరు చేశారు. అసంఘటిత కార్మికుల కోసం 2005లో కమిటీ వేశారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని వీడి బయటకు వచ్చారు. దాంతో అసంఘటిత కార్మికులను సంఘటితం చేసే పని అసంపూర్తిగా మిగిలిపోయింది అని కేటీఆర్ గుర్తు చేశారు.



# సహజ వనరుల దోపిడీ ఆగేనా...?

చిట్యాల , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):జయశంకర్ భూపాలపల్లి జిల్లాటేకుమట్ల,చిట్యాల మండలాల్లో సహజన వనరుల దోపిడీ ఆగేనా? అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండలం కలికోటపల్లి శివారు మానేరు నుండి అదేవిధంగా చిట్యాల మండలం కాల్వపల్లి మానేరు నుండి నిరంతరం రాత్రనక పగలనక ఇసుక దోపిడీ జరుగుతుందని గత ప్రభుత్వంలో లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణా జరిగేదని ప్రస్తుత ప్రభుత్వంలో ట్రాక్టర్ల ద్వారా నిరంతరం ఇసుక అక్రమ రవాణా చేస్తూ కొంత మంది నాయకులు అట్టి ఇసుకను పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ,ప్రభుత్వాలు మారినంత మాత్రాన సహజ వనరుల దోపిడీ ఆగడం లేదని , మారింది గతంలో లారీలు ద్వారా ఇప్పుడు ట్రాక్టర్ ల ద్వారా తరలించడమేనని ఎద్దేవా చేశారు. ఈ అక్రమ రవాణా ఇదేవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలకు తాగు సాగునీరు దొరకక చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని, ఇప్పటికే చలివాగు పరివాహక ప్రాంతాల్లో బోరు ఎండిపోయి పంటలు పండే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అక్రమ దందా కొనసాగుతున్న మైనింగ్ రెవెన్యూ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ ఇసుక దందాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఆకునూరి జగన్, గంధం రాజశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు..

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ దప్పు కళాబృందానికి దప్పుల బహుకరణ



సంగెం , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):నార్లవాయి గ్రామంలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఫిబ్రవరి 07 న హైదరాబాదులో జరిగే వేల గొంతులు లక్షల డప్పుల తో జరుగు మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా నేడు హనుమకొండలో జరుగు డప్పు కళాకారుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కొరకై డప్పులతో సిద్ధమై వెళుతున్న మాదిగ కళాబృందం ఈకళాబృందానికి సంఘీభావంగా మద్దతు తెలిపి డప్పులను బహుకరణ చేసిన దాతలు నాతి భాస్కర్ గౌడ్, నాతి సుధాకర్ గౌడ్ అమ్మానాన్న జ్ఞాపకార్థాలతో మరియు కోడూరి రజిత రమేష్ (మాజీ సర్పంచ్) బహుకరించారు ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ బహుకరణ చేసిన వారిని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దామెర మనోహర్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ కోటి,మొగిలి హరిశంకర్, పిట్టల మొగిలి, ఆకుల కుమారస్వామి, నాతి అజయ్, సింగిరెడ్డి పరమేశ్వర్, సింగిరెడ్డి మొగిలి, చిన్న పెల్లి వెంకటేశ్వర్లు, దామెర సామేలు, దామేర రంజిత్ ,దామెర రవి, మొలుగురి ప్రసాద్, చిలపాక అశోక్, చిలపాక ప్రశాంత్, మాదిగ మరియు మొల్గురి రజినీకాంత్,బర్ల రాజు, చింత నెవిల్,బర్ల ప్రవీణ్, మొల్గురి ప్రవీణ్, చిల్పాక చందు, అకెల్లి చోటు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న కాకతీయ ఫ్రూట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి...



చిట్యాల , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి సంబంధించిన కాకతీయ ఫ్రూట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యురాలు సూర లక్ష్మి యాభై సంవత్సరాలు అనారోగ్యం తో పరిస్థితులు బాలేక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది మరణించిన విషయం తెలుసుకున్న కాకతీయ ఫ్రూట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి హాజరై సూర లక్ష్మి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం బంధుమిత్రులను ఓదారుస్తూ అంతిమయాత్రలో పాల్గొన్న అంబాల చంద్రమౌళి మాదిగ ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ మరియు కాకతీయ ఫ్రూట్స్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఈ అంతిమయాత్రలో పాల్గొన్న వారు కమిటీ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్పరి రాజయ్య బిల్లి సాయి ఏకు పవన్ గుండ బోయిన రాములు పులి గుజ్జ నరసింహ ఇరుమాల కొమురయ్య ఫ్రూట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు అంతిమయాత్రలో పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ ఈ కార్యక్రమంలో ఫ్రూట్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామసభలను విజయవతంగా నిర్వహించాలి

**ప్రజాభిప్రాయం మేరకు, ప్రజల సమ్మతితో గ్రామసభలు.**

**గ్రామ సభలలో సంక్షేమ పథకాలు అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి.**

**చిట్టచివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందాలి, ఇది నిరంతర ప్రక్రియ.**

**గ్రామ సభలలో సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చెయ్యాలి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో , 20 జనవరి (క్రాంతిన్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రేపటినుండి నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటినుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఈ వార్డులో ఏ రోజు గ్రామ సభలో నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు, మైక్ సెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీలకు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు.

చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు మరియు ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మరియు మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, మరియు గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి మరియు వ్యవసాయ శాఖ ఏ డి లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# సమాచార కమిషనర్లను నియమించాలి

**నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధం లాంటిది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమాచార హక్కు అమలు తీరుకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్ర సమాచార కమిషన్ లో లక్షలాది రెండవ అప్పీలు పెండింగ్లో ఉండడం వల్ల ప్రజలకు కావలసిన సమాచారం సకాలంలో రాకపోవడం వల్ల సమాచార హక్కు చట్టం అమలు సక్రమంగా లేదు అని రవి రాజ రాథోడ్ అన్నారు. అనేక ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులు కూడా లేవు.మూలకు పడవేసి ఉంచారు. అధికారులకు అవగాహన లేదు.ప్రభుత్వ పాలనలో జవాబుదారీతనం పెంపొందించడానికి, అవినీతిని అరికట్టడానికి కేంద్రం సమాచార హక్కు చట్టాన్ని తెచ్చిందని రవి రాజ రాథోడ్ తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న విచ్చలవిడి అవినీతికి అడ్డుకట్టవేయడానికి సమాచార కమిషనర్లను నియమించాలన్నారు. ఇందు కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమాచార హక్కు చట్టం అమలు తీరు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వానికి రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు.

# తిరుమల వెంకన్న భక్తులకు గుడ్‌న్యూస్..

## అన్నప్రసాదంలో కొత్త ఐటమ్..!



కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం గుడ్‌న్యూస్ చెప్పింది. తిరుమలలోని వేంగమాంబ అన్న ప్రసాద వితరణ కేంద్రంలో అన్నప్రసాదంలో కొత్తగా మసాలా వడలు పెట్టాలని నిర్ణయించింది. ఇందులో తొలిసారిగా ప్రయోగాత్మకంగా సోమవారం పరిశీలించారు. ట్రయల్ రన్‌లో భాగంగా దాదాపు 5వేల మంది భక్తులకు ఉల్లిపాయలు వాడకుండా చేసిన మసాలా వడలను వడ్డించారు. మంగళవారం నుంచి సంఖ్యను పెంచాలని నిర్ణయించింది.


కొద్ది రోజులు ట్రయల్ రన్ కొనసాగించనున్నారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే సవరించి.. మెనూకు రూపకల్పన చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇక ఈ ఏడాది రథసప్తమి నుంచి పూర్తిస్థాయిలో అందరు భక్తులకు వడ్డించేలా ఏర్పాట్లు చేస్తున్నది. తొలిసారిగా ప్రయోగాత్మకంగా మసాలా వడలు వడ్డించగా.. భక్తులు రుచికరంగా ఉన్నాయంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న నుంచి పూర్తిస్థాయిలో భక్తులకు వడ్డించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు టీడీపీ అధికారులు తెలిపారు.

# ఏపీలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ..

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 27 మంది అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ రాజీవ్ కుమార్ మీనాను నియమించింది. శాంతిభద్రతల అదనపు డీజీగా ఎన్ మధుసూదన్‌రెడ్డిని బదిలీ చేసింది. ఐజీపీ ఆపరేషన్స్‌గా సీహెచ్ శ్రీకాంత్ నియమించింది.. ఆయనకు టెక్నికల్ సర్వీసెస్ అదనపు బాధ్యతలు అప్పగించింది. ఏపీ ఫోరెన్సిక్ ల్యాబ్ డైరెక్టర్‌గా జీ పాలరాజు, ఏపీఎస్పీ బెటాలిన్ల ఐజీపీగా జీ రాజకుమారిని నియమించింది. ఏసీబీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ డీఐజీగా అంబురాజన్, గ్రేహౌండ్స్ డీఐజీగా బాబ్జీ, ఏపీఎస్పీ డీఐజీగా పకీరప్ప, కర్నూల్ ఎస్పీగా విక్రాంత్ పాటిల్ బదిలీ అయ్యారు.

తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్ రాజు, ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఎస్పీగా సుబ్బారాయుడు, ఏపీఎస్పీ కర్నూల్ కమాండెంట్‌గా దీపిక, లీగల్, హ్యూమన్‌రైట్స్ కోఆర్డినేషన్ ఎస్పీగా సుబ్బారెడ్డిని బదిలీ చేసింది. సీఐడీ ఎస్పీలుగా పరమేశ్వర్‌రెడ్డి, శ్రీధర్, విశాఖపట్నం డీసీపీగా కృష్ణకాంత్ పాటిల్, అల్లూరి సీతారామరాజు అదనపు ఎస్పీగా ధీరజ్, అల్లూరి సీతారామరాజు ఆపరేషన్ అదనపు ఎస్పీగా జగదీష్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా రామ్మోహన్‌రావు, సీఐడీ ఎస్పీగా శ్రీదేవిరావు, చక్రవర్తి, కడప ఎస్పీగా అశోక్‌కుమార్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా రమాదేవి, విజయవాడ డీసీపీ అడ్మిన్‌గా సరిత, కాకినాడ ఎస్పీగా బింధుమాధవిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




# అదే నా కోరిక..

## జ్యూరిచ్ లో మనసులో మాట చెప్పిన ఏపీ సీఎం




పెట్టుబడుల ఆకర్షణే ధ్యేయంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్‌లో పర్యటిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన చంద్రబాబు నాయుడు.. జ్యూరిచ్‌లోని తెలుగు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఐరోపాలోని 125 దేశాల నుంచి వ్యాపారవేత్తలు హాజరుకావటం విశేషం. ఈ సందర్భంగా మాట్లాడిన నారా చంద్రబాబు నాయుడు.. గతాన్ని గుర్తుచేసుకున్నారు. బిల్‌గేట్స్‌ను కలిసిన సందర్భంలో ఏం జరిగిందనేదీ పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు పంచుకున్నారు.

“ నేను బిల్‌గేట్స్‌ను కలవాలని అనుకున్నా. రాయబారికి ఫోన్ చేసి అడిగా. నేను ఏపీ ముఖ్యమంత్రిని బిల్‌గేట్స్‌ను కలవాలని చెప్పా. ఆయన ఎవరినీ కలవట్లేదని, మిమ్మల్ని కూడా కలవరని వాళు చెప్పారు. రాజకీయ నాయకులను ఆయన కలవడం లేదని.. రాజకీయనేతలతో ఆయనకు అవసరం లేదని వాళ్లు చెప్పారు. కానీ తనకు బిల్ గేట్స్‌తో పనుందని చెప్పా. పది నిమిషాలు సమయం ఇవ్వండని అడిగా. దాంతో కాక్ టైల్ పార్టీ ఉంది.. అవసరమైతే ఆ పార్టీకి రావాలని వాళ్లు చెప్పారు. నేను కాక్ టైల్ పార్టీకి వచ్చి, మరుసటి రోజు పేపర్లలో రావటం కరెక్ట్ కాదని వారితో చెప్పా. ఒక పది నిమిషాలు టైమ్ కావాలని అడిగా. వాళ్లు సమయం ఇచ్చారు. “

“బిల్ గేట్స్‌తో మీటింగ్ అంటే మూడు రోజులు ప్రిపేరయ్యాను. విజన్ డాక్యుమెంట్ తయారుచేసుకున్నా. ఆయనను కలిసినప్పుడు చెప్పా. తొలుత పది నిమిషాలు అని చెప్పిన వ్యక్తి.. నేను చెప్పేది 45 నిమిషాల పాటు విన్నారు. ఆ తర్వాత నేను ఏం చేయాలో చెప్పండని బిల్ గేట్స్ అన్నారు. ఏమీ చేయక్కర్లేదని.. మైక్రోసాఫ్ట్ కంపెనీని హైదరాబాద్‌లో పెట్టమని అడిగా. అప్పటికి మైక్రోసాఫ్ట్ కంపెనీ సియాటెల్‌లో మాత్రమే ఉంది. మైక్రోసాఫ్ట్ వస్తే అన్ని కంపెనీలు వస్తాయని ఆ పనిచేశా.. సక్సెస్ అయ్యా..

ఆ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌కు వచ్చింది కాబట్టే.. తెలుగు వ్యక్తి సత్యనాదెళ్ల సీఈవో అయ్యారు” అంటూ చంద్రబాబు గతాన్ని గుర్తు చేసుకున్నారు

మరోవైపు 2047 నాటికి తెలుగువాళ్లు గొప్పగా ఉండాలనేదే తన లక్ష్యమని చంద్రబాబు చెప్పారు. ప్రపంచంలో తెలుగువాళ్లు ఎక్కడ ఉన్నా కూడా.. ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఇక ఆంధ్రప్రదేశ్ యువతలోనూ నైపుణ్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం పెరుగుతోందన్న చంద్రబాబు నాయుడు..ఆంధ్రప్రదేశ్‌ను కూడా వర్క్ ఫ్రమ్ హోం హబ్‌గా తయారు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంతో ఇంటి దగ్గర ఉంటూ పనిచేస్తూనే సంపాదించుకోవచ్చని అన్నారు. అందుకే ఏపీని వర్క్ ఫ్రమ్ హోమ్ హబ్‌గా మార్చాలనేది తన కోరికని చెప్పారు. ఇందులో భాగంగా కోవర్కింగ్ స్పేస్‌లను అభివృద్ధి చేయనున్నట్లు చంద్రబాబు వివరించారు. విదేశాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలు సహకరిస్తే మ్యాన్ పవర్‌ను ఫిజికల్‌గా, వర్చువల్‌గా అందిస్తామని చంద్రబాబు చెప్పారు.

# నాకైనా, లోకేష్‌కైనా ఆయన ఆశీర్వాదం ఉంటేనే పదవులు : వంగలపూడి అనిత

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం డిప్యూటీ సీఎం పదవిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. మంత్రి నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలంటూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరటంతో.. ఈ చర్చ మొదలైంది. ఆ తర్వాత సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పిఠాపురం ఎస్వీఎస్ఎన్ వర్మ, రఘురామకృష్ణరాజు వంటి నేతలు కూడా నారా లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని రిక్వెస్ట్ చేశారు. ఈ పరిణామాల మధ్య నారా లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవిపై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

సోమవారం ఉదయం సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామిని హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హోం మంత్రికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. లక్ష్మీనరసింహస్వామి దర్శనం అనంతరం వంగలపూడి అనితకు పండితులు వేద ఆశీర్వచనం అందించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన వంగలపూడి అనిత.. నారా లోకేష్‌కు డిప్యూటీ సీఎం పదవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విలేకర్లు ఈ విషయమై ప్రశ్నించగా.. హోంమంత్రి బదులిచ్చారు. తనకైనా, నారా లోకేష్‌కు అయినా దేవుడి ఆశీర్వాదాలు ఉంటేనే పదవులు వస్తాయని వంగలపూడి అనిత బదులిచ్చారు. తమతో పాటుగా అందరూ దేవుణ్ని కోరుకుంటే ఏ పదవులైనా వస్తాయంటూ వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.

మరోవైపు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లు ప్రకటించడంపై వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్రం ప్రకటించిన ప్యాకేజీయే సమాధానమని వంగలపూడి అనిత అన్నారు. అనంతరం గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌ను వంగలపూడి అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల నిర్వహణపై ఆరా తీశారు. అలాగే రౌడీ షీటర్ల వివరాలను పరిశీలించారు. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని.. ఎంతటి వారున్నా ఉపేక్షించవద్దని ఆదేశించారు.



# పోలీస్ స్టేషన్‌లో పట్ట పగలు ఇదేం పని..

## పాపం ఆమె బలి, సీసీ కెమెరాను గమనించలేదు!

ఏదైనా దొంగతనం జరిగితే ఏం చేస్తాం.. నేరుగా వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. అయితే పోలీస్ స్టేషన్‌లో చోరీ జరిగితే.. అందులో పోలీసుల వస్తువులు దొంగతనం చేస్తే.. విశాఖపట్నం జిల్లాలో అదే జరిగింది. పండుగ రోజు పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్ మొబైల్ మాయమైంది.. ఈ ఘటనతో అందరూ అవాక్కయ్యారు. పోలీసులు వెంటనే సీసీ ఫుటేజ్ చెక్ చేస్తే అసలు విషయం బయటపడింది.

దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో.. ఈ నెల 13న భోగి పండుగ కావడంతో సందడి వాతావరణం కనిపించింది. ఓ మహిళా కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ముగ్గులు వేస్తున్నారు. ఆమె మొబైల్‌ను స్టేషన్‌లో ఉన్న టేబుల్‌పై పెట్టారు.. అయితే కొద్దిసేపటి తర్వాత చూస్తే మొబైల్ అక్కడ లేదు.. దీంతో ఆమె కంగారుపడ్డారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి విషయం చెప్పి.. మొబైల్ గురించి ఆరా తీశారు.. అక్కడ వెతికినా లాభం లేకుండా పోయింది. వెంటనే పీఎస్‌లో ఉన్న సీసీ ఫుటేజ్ చెక్ చేస్తే కానీ అసలు సంగతి అర్థం కాలేదు. ఓ వ్యక్తి టేబుల్‌పై ఉంచిన మొబైల్‌ను తీసుకుని అక్కడి నుంచి మెల్లిగా జారుకున్నాడు. అతడి గురించి ఆరా తీస్తే అప్పుడు అసలు మ్యాటర్ తెలిసింది.

పెదగంట్యాడ మండలం నమ్మిదొడ్డి జంక్షన్ దగ్గర పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి కొందర్ని అదుపులోకి తీసుకున్నారు. వీరందర్ని దువ్వాడ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.. అయితే పేకాట శిబిరంలో దొరికిపోయినవారికి ష్యూరిటీ కోసం మానేపల్లి సత్యనారాయణ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆయనే లేడీ కానిస్టేబుల్ మొబైల్ నొక్కేసి అక్కడి నుంచి మెల్లిగా నుంచి జారుకున్నాడు. ఇదంతా పోలీస్ స్టేషన్‌లోని సీసీ కెమెరాలో రికార్డైంది. వెంటనే సత్యానారాయణను పట్టుకుని మొబైల్ స్వాధీనం చేసుకున్నారు.. అతడు మొబైల్‌లో సిమ్ కార్డు తీసి పడేశాడు.

నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.. పోలీస్ స్టేషన్‌కు ష్యూరిటీ కోసం వచ్చి.. ఇలా చోరీ చేసి సీసీ ఫుటేజ్‌తో అడ్డంగా దొరికి జైలు పాలయ్యాడు



# మార్చి నుంచి నైని బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి - ఫలించిన చర్చలు

**నైని బొగ్గు బ్లాక్ దగ్గరే 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు నిర్మిస్తాం.**

**అవసరమైన స్థలాన్ని కేటాయించండి**

**ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర సీఎం మోహన్ చరణ్ మాంజీ తో డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఓ లేఖను ఆయనకు అందజేశారు. ఒరిస్సా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో నైని బొగ్గు గనిని స్థాపించేందుకు ఒడిస్సా సీఎం కార్యాలయం నుంచి అద్భుతమైన మద్దతు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రగాఢ కృతజ్ఞత తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు. గత సంవత్సరం జూలై 24న మీతో జరిగిన సమావేశాన్ని ఎప్పటికీ మర్చిపోలేను, ఆ చర్చలు ఫలవంతం అయ్యాయని తెలిపారు. నైని క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయాలి. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది, లాజిస్టిక్స్ లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైనా బొగ్గు గని సమీపంలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్ గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది, దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, ఉత్పత్తి అయిన బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఒరిస్సా సీఎంకు అందించిన లేఖలో తెలిపారు.



20వ ఎలక్ట్రికల్ పవర్ సర్వే నివేదిక ప్రకారం రాబోయే మూడు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్కు భారీ డిమాండ్ ఉంటుంది. 1.5.2024 న Moc కార్యదర్శి రాసిన లేక ద్వారా గనులకు దగ్గరగా కొత్త థర్మల్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించాల్సిన అవసరం ఉంది. రవాణా ఖర్చును తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాల నేపథ్యంలో గని నుంచి విద్యుత్తు ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. సింగరేణి అధికారుల బృందం, ఒడిస్సా అధికారుల బృందంతో జరిగిన చర్చల్లో భాగంగా జరపాడ/తుకుడ& హండప్ప/బని నాలిని సైట్లు రెండు రాష్ట్రాలకు చాలా ప్రయోజనకరమైనవి, ఇవి ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు సానుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని నైని బొగ్గు గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి తగిన భూమిని కేటాయించేందుకు, ఏర్పాట్లచేసేందుకుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు.

# సీఎంను కలిసిన నాగానంద్ దంపతులు




తొర్రూరు , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):సింగపూర్ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఉమ్మడి వరంగల్ జిల్లా వాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. సింగపూర్లో ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. సింగపూర్ లోని మెరీనా బేసాండ్స్ హెూటల్లో వరంగల్ కు చెందిన ఐటీ ఉద్యోగి రాపోలు నాగానంద్, ఆయన భార్య లావణ్య లు సీఎంను కలిశారు.రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో భాగంగా సీఎం సింగపూర్ పర్యటనలో ఉండగా వరంగల్ కు చెందిన నాగానంద్ దంపతులు కలవగా ఐటీ అభివృద్ధికి తెలంగాణలో చేపట్టాల్సిన చర్యలపై సీఎం అడిగి తెలుసుకున్నారు.ఎన్నారైలు స్వరాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని, పుట్టిన గడ్డకు చేయూతా అందించడంలో ఎన్నారైల తోడ్పాటు మరువలేనిదని సీఎం తెలిపారు. సింగపూర్ లో సీఎంను కలవడం ఆనందంగా ఉందని నాగానంద్ దంపతులు అభిప్రాయపడ్డారు.

# నాగారం మున్సిపాలిటీ అభివృద్ధి కి సహకరించిన ప్రజలందరికి ధన్యవాదాలు చైర్మన్ చంద్రారెడ్డి

నాగారం , 20 జనవరి (క్రాంతిన్యూస్ : మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపాలిటీ లో చైర్మన్ చంద్ర రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో మొత్తం 3 కోట్ల 80 లక్షల రూపాయలతో 20 వార్డుల్లో సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు తీర్మానించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాగారం మున్సిపల్ అభివృద్ధికి ఈ 5 సంవత్సరాలలో కాలంలో సహకరించిన కౌన్సిలర్స్ మరియు నాగారం , రాంపల్లీ పట్టణ ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సమావేశంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్స్ ,మరియు కో ఆప్షన్ సభ్యులు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# మన జాతి గోవుల రక్షణ కోసం ప్రాణాలకు తెగించైనా పోరాడుతాం: టీటీడీ గోశాల మాజీ బోర్డు సభ్యులు కోటి శ్రీధర్ జి




మన జాతి గోసంపదను ప్రకృతి వ్యవసాయానికి వినియోగిస్తే పంట దిగుబడి పెరిగి రైతులు లాభ సాటిగా ఉంటారని టీటీడీ గోశాల మాజీ బోర్డు సభ్యులు కోటి శ్రీధర్ జి తెలిపారు. అక్రమంగా కమెలకు తరలిస్తున్న TS 20T 6283 వాహనం (40) గోవులను అడ్డుకొని ములుగు పోలీసుల సహకారంతో రాజాపేట్ చల్లూరు లోని గోశాలకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.గో సేవకులు మన జాతి గోవులను కాపాడుకోవడం కోసం రాజకీయ నాయకులు పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టి జైలు పాలు చేసిన వాటికోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కాపాడుకోవడమే మా ప్రథమ కర్తవ్యం అని టిటిడి గోశాల మాజీ బోర్డు సభ్యులు, గోరక్షక్ దళ్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కోటి శ్రీధర్ జీ సూచించారు. మోలుగు పోలీసుల సహకారంతో మొత్తం (40) గోవులను రక్షించడం జరిగింది ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్ బహదూర్ పుర స్లాదర్ హౌస్ తరలిస్తూ ఉండగా వాటిని అడ్డుకొని రాజాపేట్ చల్లూరు గోశాలకు గోరక్షాదళ్,విహెచ్చి, బజరంగదళ్, శ్రీ హిందూ తక్త్ సభ్యులతో కలసి టీటీడీ గోశాల బోర్డు సభ్యులు, అఖిల భారత ప్రధాన కార్యదర్శి కోటి శ్రీధర్ జీ. తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గోరక్షా దళ్ తెలంగాణ అధ్యక్షుడు కాలు సింగ్, గోరక్షా దళ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు ఎం. విజయరామ్ కుమార్ యాదవ్, గోరక్షా దళ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి బండారు పవన్ రెడ్డి, రవీందర్ గౌడ్, బీజేపీ మేడ్చల్ జిల్లా డాక్టర్ ఎర్రం పూర్ణం శాంతి గుప్త, ఉమాదేవి దొంకండ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గోరక్షా దళ్ నగర అధ్యక్షుడు శంకర్ యాదవ్, శ్రీకాంత్,గోరక్షక్ దళ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవి నందర్కర్, సచిన్, కట్ల నాగరాజు చారి, బండారు శ్రవణ్ కుమార్ రెడ్డి, రాహుల్, సోను సింగ్ బిడ్లా, అజయ్, ప్రశాంత్, అబిఖ్, సతీష్ సింగ్, నర్సింగ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆయుర్వేదిక్ క్లినిక్, శ్రీ లల్లి ఫార్మసీ నూతన ప్రారంభం....

నెల్లూరు, 20 జనవరి (క్రాంతిన్యూస్ ):నెల్లూరు నగరంలోని స్థానిక చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు నందు డాక్టర్ విందోష్ నూతనంగా వైద్య ఆయుర్వేదిక్ క్లినిక్, లల్లి ఫార్మసీని ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. జ్ఞాన ప్రసూన, డాక్టర్ హరినాథ్ చారి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతిలో ఆయుర్వేదిక్ విద్యను అభ్యసించి , ఉన్నత విద్యను అభ్యసించి తర్ఫీదు పొందిన డాక్టర్ విందోష్ నెల్లూరు నగరంలో ఆయుర్వేద క్లినిక్ ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విందోష్ మాట్లాడుతూ ఆయుర్వేదంలో అన్ని రకాల రుగ్మతలకు తమ వద్ద అన్ని రకాల చికిత్సలకు వైద్య సదుపాయం కలదని చిన్నపిల్లలకు పెద్దవారికి తమ వద్ద ఆయుర్వేదంలో తర్ఫీదు పొందిన వివిధ వైద్యులు ఉన్నారని కావున నెల్లూరు జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రుల దాతృత్వం

**ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లక్ష 15 వేల కళావేదిక నిర్మాణం**

**150 మంది విద్యార్థులకు ప్లేట్ల అందజేత**




చెన్నరావుపేట , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తమ కుమారుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు ఒక లక్ష పదిహేను వేల విలువైన కళావేదికను నిర్మించారు. ఇంజనీరింగ్ చదువుతూ సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన కసరబోయిన నాగరాజు జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు కసర బోయిన కట్టయ్య రమాదేవి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కళా వేదిక నిర్మాణం కొరకు కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు భాషు మియా, పరికి మధుకర్ ఇతర సభ్యుల కోరిక మేరకు తమ కుమారుడి జ్ఞాపకాలు చిరకాలం నిలిచిపోవాలని, విద్యార్థులకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో కట్టయ్య రమ దంపతులు కుమారుని కోల్పోయిన బాధలో కూడా మనో నిబ్బరంగా వేదిక నిర్మించి ఇవ్వడం చిరస్మరణీయమని హెచ్ఎం తేజావత్ జయ ప్రశంసించారు.యువత రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనాలు నడపాలని, వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా భావంతో తల్లిదండ్రులు వేదిక నిర్మించడం అందరికీ ఆదర్శప్రాయమని ఉప్పరపల్లి గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు తెలిపారు.కళా వేదిక ప్రారంభ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషు మియా, పరికి మధుకర్, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు పులి దేవేందర్, కసరబోయిన నాగరాజు కుటుంబ సభ్యులు అఖిల, లచ్చుమ్మ,రమ, బంధుమిత్రులు, గ్రామస్తులు, యువజన సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుంటూరు పల్లె రెడ్ల పై వారం రోజుల్లోపు చర్యలు తీసుకోకపోతే జిల్లా స్థాయిలో ఆందోళన కార్యక్రమానికి సిద్ధం డాక్టర్ మారం తిరుపతి యాదవ్



రామగుండం , 20 జనవరి (క్రాంతిన్యూస్ ): ఎలకలపల్లి గ్రామంలో పత్రిక సమావేశాన్ని జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పత్రిక సమావేశంలో ఈనెల 14న జరిగిన స్మశాన వాటికకు సంబదించి సాంఘిక,సామాజిక బహిష్కరణ చాలా హేయమైన చర్యగా భావించి పెద్దపల్లి జిల్లా ముఖ్య యాదవ నాయకులు విచ్చేసి ఎలకలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాగం శ్రీనివాస్ యాదవ్ కు మద్దతుగా పత్రికా సమావేశాన్ని గ్రామంలో ఉన్న వివిధ కులాల పెద్దల సమక్షంలో అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శిలారపు పర్వతాలు యాదవ్, నిర్వహించారు ఈ సందర్భంగా జికేఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎలకలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాగం శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి జరిగిన సాంఘిక, సామాజిక బహిష్కరణను గ్రామస్తులతో పాటుగా జిల్లాయాదవ సంఘం ఖండిస్తున్నదని,సమాజంలో అందరికీ జరిగిన అవమానమని, ఎల్కలపల్లి స్మశాన వాటిక ప్రభుత్వ స్థలంలో ఉన్నదని ప్రభుత్వ నిధులు వినియోగించి నిర్మించిన స్మశాన వాటికలో అన్ని వర్గాల ప్రజలకు హక్కు, అనుమతి ఉంటుందని అట్లాంటి స్మశాన వాటికకు గుంటూరు రెడ్లుగా చెప్పబడే ఒక వర్గం మాకే సొంతం మీరు ఎవరు కూడా ఈ స్మశాన వాటికకు రాకూడదు. ఇది మా గుంటూరు రెడ్లు మాత్రమే ఇందులో కార్యక్రమాలు చేసుకుంటాం, మీకు ఇక్కడికి రావడానికి అనుమతి లేదని బహిష్కరిస్తున్నామని అంటే పోలీస్ సహకారంతో ఖననం చేసుకునే పరిస్థితి వచ్చిందని ఇంతకు ముందు వారి మీద రాగం శ్రీనివాస్ యాదవ్ పోలీస్ స్టేషన్లు పిటిషన్ ఇచ్చి ఉన్నారని, ఇప్పటి వరకు వారి మీద ఎలాంటి చర్యలు పోలీసులు తీసుకోలేదని, అరెస్టు చేయలేదని వెంటనే వారి మీద చర్యలు తీసుకుంటూ పోలీసు వారు వెంటనే అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వ స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని కబ్జాకు గురైన స్థలాలను మళ్లీ ప్రభుత్వం స్వాధీన పరుచుకుంటదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి స్థానిక ఎమ్మెల్యే చెబుతున్న మాటలను ఉల్లంఘించి ప్రభుత్వ స్థలాలను ఈ గ్రామంలో 100 ఎకరాల పైన గుంటూరు రెడ్లు ప్రభుత్వ భూములను ఆక్రమించి అనుభవిస్తున్నారని వాటిని వెంటనే ప్రభుత్వం స్వాధినపర్చుకోవాలని, కబ్జా చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని . అన్నారు తెలంగాణ ఉద్యమంలో గుంటూరు రెడ్ల పైన దాడులు జరుగుతే ఎలకలపల్లి గ్రామస్తులు వారి ఇండ్లలోనే ఆశ్రయమిచ్చి అన్నం పెట్టి కాపాడుకుంటే ఈరోజు మానవీయ కోణంలో కూడా ఆలోచించక సామాజిక, సాంఘిక బహిష్కరణలు చేయడం అవమాన నీయమని అన్నారు. వారం రోజుల్లోగా వారి మీద చర్యలు, తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సామాజిక ఉద్యమాలకు, శ్రీకారం చుడుతామని, హెచ్చరించారు మరియు ప్రభుత్వం వెంటనే గుంటూరు రెడ్ల పైన చర్యలు తీసుకుంటూ అరెస్టు చేయాలని ఎమ్మార్వో ప్రభుత్వ స్థలాలను సర్వే చేయించి ప్రభుత్వ స్థలంలో ఉన్న స్మశాన వాటికకు బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని అగ్రవర్ణాలుగా చెప్పబడుతున్న గుంటూరు రెడ్ల పైన చర్యలు తీసుకోని సమస్యను పరిష్కరించాలని పత్రికా ముఖంగా కోరారు .కార్యక్రమంలో మేకల కొమురయ్య, బక్కతట్ల కుమార్, పల్లె శ్రీనివాస్, రాజమణి, గ్రామ అధ్యక్షుడు వినోద్, మల్లెత్తుల నాగరాజు, ఐలన్న, పెద్దకొమురయ్య, ఆర్కుతి కొమురయ్య, వరుణ్, సతీష్, తదితరులుపాల్గొన్నారు.

# ఆరోగ్య క్రాంతి

## ఈ చలికాలపు చర్మ సమస్యలకు ఇలా గుడ్ బై చెప్పేయండి

చలికాలం వచ్చిందంటే చర్మం పొడిగా మారడం సహజం. చల్లటి గాలులు, తక్కువ తేమ, ఎండ లేకపోవడం వల్ల చర్మం సులభంగా నీరసం పొందుతుంది. ఈ పరిస్థితుల్లో చర్మానికి సరైన తగిన సంరక్షణ అవసరం. అందుకే చలికాలం కోసం కొన్ని ముఖ్యమైన చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం.

చలికాలంలో చర్మ సమస్యలు ?

చలికాలంలో చల్లటి గాలులు చర్మంపై ఉన్న సహజ నూనెను తొలగిస్తాయి. తక్కువ తేమ శాతం వల్ల చర్మం పొడిగా మారి, చిట్లిపోతుంది. ఈ పరిస్థితులు చర్మం గ్లో తగ్గించడమే కాకుండా.. ముడతలు ఎక్కువయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. దీనివల్ల చర్మం నిస్తేజంగా కనబడుతుంది.

ఫేస్‌వాష్

చలికాలంలో తక్కువ హార్ష్ కెమికల్స్ ఉండే ఫేస్‌వాష్ వాడడం మంచిది. వేసవిలో మనం ఎక్కువ నురగ కలిగిన క్లెన్సర్లను ఉపయోగిస్తాం, అయితే చలికాలంలో ఇవి చర్మాన్ని మరింత పొడిగా చేస్తాయి. కాబట్టి సున్నితమైన, SLS-ఫ్రీ క్లెన్సర్ వాడితే చర్మం మృదువుగా ఉంటుంది.

టోనర్ వాడకం

చలికాలంలో టోనర్ చర్మం హైడ్రేషన్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. టోనర్‌లో హ్యూమెక్టెంట్లు ఉంటాయి. ఇవి చర్మానికి తేమను అందిస్తాయి. టోనర్ రాసిన తర్వాత మాయిశ్చరైజర్ రాస్తే, తేమ ఎక్కువ సమయం పాటు నిల్వ ఉంటుంది. ఇది చర్మం పొడిగా మారకుండా ఉండేలా చేస్తుంది.

మాయిశ్చరైజర్

తేమను అందించడంలో మాయిశ్చరైజర్ కీలక పాత్ర వహిస్తుంది. చలికాలంలో హైడ్రేటింగ్ మాయిశ్చరైజర్ వాడటం చాలా ముఖ్యమైంది. లైట్ క్రీములకంటే కాస్తా కాఠిన్యంగా ఉండే మాయిశ్చరైజర్‌ను ఉపయోగించడం



మంచిది. ఉదయం, రాత్రి రెండు సార్లు మాయిశ్చరైజర్ అప్లై చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

సన్‌స్క్రీన్

చలికాలంలో ఎండ తక్కువగా కనిపించినా, యూవీ కిరణాలు చర్మానికి హానికరమే. రోజూ PF 30 లేదా అంతకన్నా ఎక్కువ గల సన్‌స్క్రీన్‌ను ఉపయోగించడం వల్ల చర్మం పిగ్మెంటేషన్, నల్లటి మచ్చల నుంచి రక్షించబడుతుంది. సన్‌స్క్రీన్‌తో చర్మం యవ్వనంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

నీరు తాగడం మర్చిపోకండి

చలికాలంలో మనకు దాహం తక్కువగా వేస్తుంది. కానీ శరీరానికి తగినంత నీరు అందకపోతే చర్మం పొడిబారి మృతకణాలతో నిండి ఉంటుంది. కనీసం రోజుకు 8 గ్లాసుల నీరు తాగడం వల్ల తగిన తేమను అందిస్తుంది.

చర్మం కోసం కొన్ని చిట్కాలు

1. చల్లటి లేదా వేడి నీటితో కాకుండా గోరువెచ్చటి నీటితో ముఖం కడగడం చర్మానికి మంచిది.
2. వారానికి ఒకసారి చర్మంపై మృతకణాలను తొలగించేందుకు తేలికపాటి స్క్రబ్ వాడండి.
3. చలికాలంలో పెదాలు పొడిగా ఉండటానికి ట్యూట్రస్ స్టిక్ లేదా లిప్ బామ్ ఉపయోగించండి.
4. తేలికపాటి ఆహారం తీసుకోవడం చర్మానికి మంచిది.
5. చల్లగాలులకు చర్మాన్ని కాపాడటానికి షాల్స్ లేదా మఫ్లర్ ధరించడం అవసరం.
6. చలికాలంలో చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో డైట్ పాత్ర. పోషకాలు అధికంగా ఉండే ఆహారం తినడం చలికాలంలో చర్మానికి చాలా ప్రయోజనకరం. విటమిన్ ఏ,సి,ఈ వంటి పోషకాలు చర్మం కాంతివంతంగా ఉండటానికి సహాయపడతాయి. ఆకుకూరలు, సిట్రస్ పండ్లు ఎక్కువగా తినడం ద్వారా చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.

ఈ చిట్కాలను పాటించడం వల్ల చలికాలంలో చర్మానికి తగినంత సంరక్షణ అందుతుంది. చర్మం మృదువుగా, కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చలికాలం కారణంగా చర్మం పొడిబారడం, ముడతలు పడటం వంటి సమస్యలు తగ్గుతాయి.

## హైపోథైరాయిడిజం సమస్య ఉందా.. అయితే వీటిని తినకండి..!


హెల్త్ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ): ప్రస్తుత తరుణంలో థైరాయిడ్ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఇందుకు కారణాలు కూడా సరిగ్గా తెలియడం లేదు. అయోడిన్ లోపం కారణంగానే ఈ సమస్య వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే థైరాయిడ్‌లో రెండు రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఒకటి హైపో థైరాయిడిజం కాగా రెండోది హైపర్ థైరాయిడిజం. రెండు సమస్యల్లోనూ కొన్ని లక్షణాలు మనకు కామన్‌గా కనిపిస్తాయి. కానీ రెండింటికి చెందిన కొన్ని లక్షణాలు మాత్రం వేర్వేరుగా ఉంటాయి. అయితే చాలా మందికి మాత్రం హైపో థైరాయిడ్ సమస్య వస్తుంటుంది. ఇందులో భాగంగా బరువు అధికంగా పెరిగిపోతారు. శిరోజాలు రాలిపోతుంటాయి. చర్మం పొడిబారిపోతుంది. ఎల్లప్పుడూ బద్ధకంగా ఉంటారు. ఇలాంటి లక్షణాలు ఉంటే దాన్ని హైపో థైరాయిడిజం సమస్యగా భావించాలి.

సోయా ఉత్పత్తులు..

హైపో థైరాయిడిజం ఉన్నవారు డాక్టర్ ఇచ్చిన సూచన మేరకు మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే రోజూ వ్యాయామం చేయాలి. దీంతోపాటు డైట్ విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా పలు రకాల ఆహారాలను హైపో థైరాయిడిజం సమస్య ఉన్నవారు తినకూడదు. తింటే థైరాయిడ్ సమస్య మరింత ఎక్కువవుతుంది. ఇక హైపో థైరాయిడిజం ఉన్నవారు తినకూడని ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. హైపో థైరాయిడిజం ఉంటే సోయా లేదా సోయా ఉత్పత్తులను అసలు తినకూడదు. సోయా లేదా సోయా ఉత్పత్తుల్లో ఐసోఫ్లేవోన్స్ ఉంటాయి. ఇవి థైరాయిడ్ గ్రంథి పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. కనుక సోయా లేదా సోయా ఉత్పత్తులను తీసుకోకూడదు. సోయా తోఫు, సోయా పాలు, సోయా ప్రోటీన్ వంటి ఆహారాలను తినకూడదు. అలాగే సోయాతో తయారు చేసే మీల్ మేకర్‌లను కూడా తినకూడదు. ఇవన్నీ థైరాయిడ్ సమస్యను మరింత ఎక్కువ చేస్తాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలి.

టీ, కాఫీ..

టీ, కాఫీలను కూడా తక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా థైరాయిడ్ మెడిసిన్ వేసుకున్న తరువాత కనీసం 30 నుంచి 60 నిమిషాలు ఆగిన తరువాతే టీ లేదా కాఫీ సేవించాలి. లేదంటే థైరాయిడ్ మెడిసిన్‌ను శరీరం సరిగ్గా శోషించుకోకుండా టీ లేదా కాఫీలోని కెఫీన్ అడ్డుకుంటుంది. దీంతో థైరాయిడ్ సమస్య ఎక్కువవుతుంది. కనుక టీ, కాఫీలను తాగే థైరాయిడ్ పేషెంట్లు ఈ విషయంలో



జాగ్రత్తలు పాటించాలి. అలాగే హైపో థైరాయిడిజం సమస్య ఉన్నవారు కొవ్వు పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. లేదంటే థైరాయిడ్ గ్రంథిపై ప్రభావం పడుతుంది. థైరాయిడ్ గ్రంథి హార్మోన్లను సరిగ్గా ఉత్పత్తి చేయలేదు. కనుక కొవ్వు పదార్థాలను కూడా వీరు తినకూడదు.

ప్రాసెస్ చేయబడిన ఆహారాలు..

హైపో థైరాయిడిజం సమస్య ఉన్నవారు ప్రాసెస్ చేయబడిన ఆహారాలను సైతం తీసుకోరాదు. ఇవి కూడా థైరాయిడ్ గ్రంథి పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. చిప్స్, బేకరీ ఆహారాల, బిస్కెట్లు, సూప్‌లు, ఫ్రిజ్‌లో నిల్వ చేయబడిన ఫ్రాజెన్ ఆహారాలు, ప్యాకెట్ ఫుడ్స్ వంటివి ఈ కోవకు చెందుతాయి. కనుక థైరాయిడ్ సమస్య ఉన్నవారు ఈ ఆహారాలకు సైతం దూరంగా ఉంటే మంచిది. అలాగే రీఫైన్డ్ ఆహారాలను కూడా థైరాయిడ్ సమస్య ఉన్నవారు తినకూడదు. ముఖ్యంగా స్వీట్లు ఈ కోవకు చెందుతాయి. స్వీట్లను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. దీంతో థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుచుకోవచ్చు. అదేవిధంగా తెలుపు రంగులో ఉండే బ్రెడ్, మొక్కజొన్న వంటి ఆహారాలకు సైతం థైరాయిడ్ ఉన్నవారు దూరంగా ఉండాలి. లేదంటే థైరాయిడ్ సమస్య మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. ఇలా పలు ఆహారాలకు దూరంగా ఉంటే థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుచుకోవచ్చు.

## ఎముకలు దృఢంగా వుండాలంటే వీటిని తినాలి?



హెల్త్ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):దృఢమైన ఎముకలు. కొంతమందిలో ఎముకలు బలహీనంగా వుంటాయి. కాస్తంత బలమైన పనులు చేస్తే కాళ్ల నొప్పులు, చేతులు, వెన్ను నొప్పి అంటుంటారు. దీనికి కారణం ఎముక పుష్టి పెరిగే ఆహారాన్ని తీసుకోకపోవడమే. ఎలాంటి ఆహారం తీసుకుంటే ఎముకలు దృఢంగా మారుతాయో తెలుసుకుందాము.

వాల్ నట్స్‌లో కాల్షియం ఉంటుంది. వీటిని పాలతో కలిపి తింటే మంచిది.

సాల్మన్ చేపలను తినడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి.

కోడిగుడ్లలో ప్రొటీన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి వాటిని తీసుకోవాలి.

బచ్చలికూరలో ఐరన్, కాల్షియం, విటమిన్ కె ఉంటాయి కనుక తరచు ఈ ఆకు కూరను తింటుండాలి.ఎర్ర ముల్లంగిలో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి ఉంటాయి.

పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది కనుక ఎముకల బలానికి తోడ్పడుతాయి.సోయాబీన్‌లో పాలతో సమానమైన కాల్షియం ఉంటుంది. పాలు, సోయాబీన్స్ తర్వాత, అత్యధిక కాల్షియం కంటెంట్ కలిగిన కూరగాయ బ్రోకలీ.

# చాలా బాధపడ్డాను.. నిరాశ చెందాను..!

స్పోర్ట్స్ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఎడిషన్‌కు సంబంధించిన మెగా వేలం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేలంలో ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు పోటీపడి మరీ కోట్లాది రూపాయలు ఖర్చు చేశాయి. అయితే, టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఉమేష్ యాదవ్ ను కొనుగోలు చేసేందుకు మాత్రం ఆసక్తి చూపలేదు. ఈ క్రమంలో సీనియర్ ఆవేదన వ్యక్తం చేశాడు. వేలంలో ఫ్రాంచైజీలు కొనుగోలు చేయకపోవడంతో తాను చాలా బాధపడ్డానని.. నిరాశ చెందానని ఉమేష్ పేర్కొన్నాడు. ఉమేష్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు నాలుగు జట్ల తరఫున బరిలోకి దిగాడు. ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు. కోల్‌కతా నైట్ రైడర్స్, గుజరాత్ టైటన్స్ తరఫున ప్రాతినిథ్యం వహించిన విషయం తెలిసిందే.అయితే, స్పోర్ట్స్ ఛానెల్‌తో ఉమేశ్ మాట్లాడుతూ ఐపీఎల్‌లో తాను 15 సంవత్సరాలుగా ఆడుతున్నానని తెలిపాడు. ఈ ఐపీఎల్ తనకు చాలా షాకింగ్ ఉందని చెప్పాడు. తాను ఎందుకు అబద్ధం చెప్పాలని.. ఈ విషయంలో తనకు బాధగా ఉందని పేర్కొన్నాడు. దాదాపు 150 ఐపీఎల్ మ్యాచులు ఆడిన తర్వాత జట్టులో స్థానం లభించకపోతే ఏ ఆటగాడికైనా షాకింగ్‌గా ఉంటుందని చెప్పాడు. అయితే, అది ఫ్రాంచైజీ, వారి వ్యూహాలపై ఆధారపడి ఉంటుందన్న ఉమేష్.. వేలంలో తన పేరు ఆలస్యంగా రావడం.. డబ్బు లేకపోవడం వల్ల ఏదో విధంగా తాను ఐపీఎల్‌కు దూరమయ్యాయని చెప్పాడు.తాను చాలా నిరాశ, కలత చెందానన్న ఉమేష్.. ఎవరి నిర్ణయాన్ని మార్చలేనని వాపోయాడు. ఉమేష్ యాదవ్ ఐపీఎల్‌లో గత 15 సీజన్స్‌లో పాల్గొన్నాడు. ఇందులో 148 మ్యాచులు ఆడిన ఫాస్ట్ బౌలర్ 144 వికెట్లు పడగొట్టాడు. ఇక రిటైర్మెంట్‌పై స్పందిస్తూ.. తాను 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయలేనప్పుడు రిటైర్ అవుతానని ప్రకటించాడు. అప్పటి వరకు బౌలింగ్ చేస్తుంటానని.. ఈ విషయం ఎవరికీ చెప్పాల్సిన అవసరం లేదని తెలిపాడు. ఉమేష్ టీమిండియా తరఫున 57 టెస్టులు, 75 వన్డేలు, 9 టీ20 ఆడాడు. టెస్టుల్లో 170 వికెట్లు, వన్డేల్లో 106, టీ20ల్లో 12 వికెట్లు తీశాడు. ఇక ఉమేష్ యాదవ్ జూన్ 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా తరఫున చివరి మ్యాచ్ ఆడాడు.




# రంజీలో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్.. జట్టును ప్రకటించిన ముంబై




స్పోర్ట్స్ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):భారత కెప్టెన్ రోహిత్ శర్మ , రైజింగ్ స్టార్ యశస్వి జైస్వాల్.. ముంబై రంజీ జట్టుకు ఆడనున్నారు. రంజీ టోర్నీలో భాగంగా జనవరి 23 నుంచి జమ్మూకశ్మీర్‌తో జరగనున్న మ్యాచ్‌కు .. ముంబై క్రికెట్ సంఘం జట్టు సభ్యులను ప్రకటించింది. ఆ బృందంలో రోహిత్, జైస్వాల్ ఉన్నారు. అజింక్య రహానే సారథ్యంలో ముంబై జట్టు మ్యాచ్ ఆడనున్నది. రంజీ ట్రోఫీలో ఆడేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ఇటీవల రోహిత్ పేర్కొన్న విషయం తెలిసిందే.

ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన సిరీస్‌లో రోహిత్ సరైన రీతిలో పర్ఫార్మ్ చేయలేదు. దీంతో అతను చివరి టెస్టు నుంచి తప్పుకున్నాడు. అయితే శనివారం చాంపియన్స్ ట్రోఫీకి చెందిన జట్టును ప్రకటించారు. సీటీ టోర్నీ కోసం రోహిత్ పగ్గాలు చేపట్టనున్నాడు. ఆసీస్ టూర్‌లో పేలవ ప్రదర్శన కారణంగా.. ప్లేయర్లు స్వదేశీ క్రికెట్‌లో ఆడాలంటూ బీసీసీఐ ఓ నిబంధన కూడా పెట్టిన విషయం తెలిసిందే. గత ఆరేడేళ్ల నుంచి రెగ్యులర్‌గా టెస్టు క్రికెట్ ఆడడం వల్ల.. స్వదేశీ టోర్నీలో ఆడే అవకాశం లేకుండాపోయిందని ఇటీవల రోహిత్ పేర్కొన్నాడు.

ముంబై జట్టు:

అజింక్య రహానే(కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, ఆయుష్ మాత్రే, శ్రేయాస్ అయ్యర్, సిద్దేశ్ లాడ్, శివం దూబే, హార్దిక్ తామోర్(వికెట్ కీపర్), ఆకాశ్ ఆనంద్, తనుష్ కొటియాన్, షామ్స్ ములానీ, హిమాన్షు సింగ్, శార్దూల్ ఠాకూర్, మోహిత్ అవస్తీ, సిల్వెస్టర్ డిసౌజా, రోస్టన్ దయాస్, కర్ష్ కొఠారి.

# లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా రిషబ్ పంత్




స్పోర్ట్స్ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ): ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా భారత జట్టు స్టార్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ నియామకమయ్యాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ ఓనర్ సంజీవ్ గొయెంకా వెల్లడించారు. రాబోయే ఐపీఎల్‌లో పంత్ అంత్య విజయవంతమైన కెప్టెన్‌గా నిలుస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు గొయెంకా. ఇటీవల జెద్దా వేదికగా జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో లక్నో జట్టు రూ.27కోట్లు పోసి కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్-2025 సీజన్ ఈ ఏడాది మార్చి చివరి వారంలో మొదలుకానున్నది. ఈ సీజన్‌కు రిషబ్ పంత్‌ను జట్టు యాజమాన్యం నియమించింది. గత సీజన్ వరకు లక్నో జట్టు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ కొనసాగాడు. లక్నో కేఎల్ రాహుల్‌ను రిటెన్ చేసుకునేందుకు ఆసక్తి చూపలేదు. ఇక రిషబ్ పంత్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో కొనసాగిన విషయం తెలిసిందే. రిషబ్ పంత్ ఢిల్లీకి 2016 నుంచి ప్రాతినిథ్యం వహిస్తూ వచ్చాడు. 110 మ్యాచ్‌ల్లో 35.31 సగటుతో 3,284 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 18 అర్ధ సెంచరీలు ఉన్నాయి. పంత్ 2021లో ఢిల్లీ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అదే సీజన్‌లో జట్టును ప్లేఆఫ్ వరకు చేర్చాడు. IPL 2025 సీజన్ కోసం మెగా వేలానికి ముందు, లక్నో నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్, మొహ్సిన్ ఖాన్, ఆయుష్ బదోనిని రిటెన్ చేసుకుంది. గత సీజన్ లక్నోకు ఏమాత్రం కలిసిరాలేదు. 14 మ్యాచ్‌ల్లో ఏడు విజయాలు, ఏడు ఓటములతో 14 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచింది.


# చాంపియన్స్ ట్రోఫీ గెలిచి వస్తే.. 140 కోట్ల మంది స్వాగతిస్తారు : రోహిత్ శర్మ

స్పోర్ట్స్ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ): టీమిండియా చాంపియన్స్ ట్రోఫీ గెలిచి భారత్‌కు వస్తే 140 కోట్ల మంది భారతీయులు తమను స్వాగతిస్తారని కెప్టెన్ రోహిత్ శర్మ పేర్కొన్నారు. ముంబయి క్రికెట్ అసోసియేషన్ వాఖండే స్టేడియం 50వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించింది. రోహిత్ శర్మతో పాటు దిగ్గజ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి, అజింక్య రహానే వంటి స్టార్ ఆటగాళ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రోహిత్ చాంపియన్స్ ట్రోఫీ గురించి స్పందించాడు. టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత భారీగా అభిమానులు స్వాగతించారని గుర్తు చేశాడు. పాక్, దుబాయి వేదికగా జరిగే చాంపియన్స్ ట్రోఫీని గెలిచి.. అభిమానులకు మరోసారి అదే అనుభూతిని ఇవ్వాలనుకుంటున్నట్లు




తెలిపాడు. ప్రపంచకప్ గెలుపొందడం ఒక విషయమని.. దాన్ని ప్రజలతో కలిసి సంబురాలు జరుపుకోవడం మరొక విషయమని తెలిపాడు. చాంపియన్స్ ట్రోఫీని గెలిచి మళ్లీ వాంఖడే మైదానానికి తీసుకువస్తామని ప్రయత్నిస్తామని రోహిత్ హామీ ఇచ్చాడు. దుబాయికి వెళ్లిన సమయంలో 140 మంది ప్రజల ఆశీస్సులు తమ వెంట ఉంటాయని తనకు తెలుసునని.. ట్రోఫీని గెలిచి మళ్లీ వాంఖడేకు తీసుకువచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని చెప్పాడు. జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న సన్నీ, సచిన్

ఈ సందర్భంగా టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ వాంఖడేతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. స్టేడియానికి వెళ్లినప్పుడల్లా సొంత మైదానంలో ఉన్నట్లు భావిస్తానని చెప్పాడు. 1974లో వాంఖడే స్టేడియం నిర్మించినప్పుడు.. మా డ్రెస్సింగ్ రూమ్ కింద ఉండేదని.. ప్రాక్టీస్ సెషన్ కోసం తాము మొదటిసారి మైదానంలోకి అడుగుపెట్టామంటూ గుర్తు చేసుకున్నారు.




# ధృవ నక్షత్రం కథకు సూర్య నో చెప్పడం తట్టుకోలేకపోయా




మూవీ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ):కోలీవుడ్‌లో యాక్టర్, దర్శకుడిగా విజయవంతంగా ప్రయాణాన్ని సాగిస్తున్న సెలబ్రిటీల జాబితాలో టాప్‌లో ఉంటాడు గౌతమ్ మీనన్. ఈ స్టార్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలతోపాటు సూపర్ క్రేజ్ ఉంటుంది. గౌతమ్ మీనన్ చాలా కాలం క్రితం విక్రమ్ హీరోగా ధృవ నక్షత్రం సినిమాను ప్రకటించాడని తెలిసిందే.ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం వాయిదా పడుతూ వస్తోంది. అయితే ఓ చిట్‌చాట్‌లో ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు గౌతమ్ మీనన్. ఈ మూవీ కథను మొదట వేరే హీరోలకు చెప్తే.. పలు కారణాల వల్ల వాళ్లు సినిమాను తిరస్కరించారన్నాడు గౌతమ్ మీనన్. ఆ హీరోల అభిప్రాయాన్ని అర్థం చేసుకోవడం వల్ల సినిమాను రిజెక్ట్ చేసినందుకు నేనేమీ బాధపడలేదన్నాడు. కానీ ఈ కథకు సూర్య నో చెప్పడాన్ని మాత్రం తట్టుకోలేకపోయాయని.. అది నన్నెంతో బాధించింది.నేను ధృవ నక్షత్రం రిలీజ్ చేయాలని చాలా ప్రయత్నిస్తున్నా. తప్పకుండా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం. చాలా ఏండ్ల క్రితం తెరకెక్కించినప్పటికీ ప్రేక్షకులు బోర్‌గా ఫీల్ కారు. నేటితరం ప్రేక్షకులకు ఈ మూవీ తప్పకుండా నచ్చుతుందని ధీమా వ్యక్తం చేశాడు. ఇంకేంటి మరి చాలా కాలంగా విడుదలకు నోచుకోని ఈ మూవీ త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతుందన్న మాట.

# కొత్త తేదీన వస్తున్న విజయ్ దేవరకొండ



మూవీ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ): విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో నటిస్తోన్న వీడీ12 . ఈ చిత్రంలో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.ఈ మూవీ ముందుగా మార్చి 28న గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు మేకర్స్ ప్రకటించారని తెలిసిందే. అయితే తాజాగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. విడుదలకు మరింత సమయం దొరకడంతో.. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న సినిమా ప్రమోషన్స్ కోసం ఈ టైంను వినియోగించుకోవాలని కోరుతున్నారు మూవీ లవర్స్, అభిమానులు.రెండు భాగాలుగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడు.ఈ చిత్రానికి పాపులర్ మలయాళం సినిమాటోగ్రాఫర్ గిరీష్ గంగాధరన్ పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.విజయ్ దేవరకొండ మరోవైపు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా దర్శకత్వంలో VD14 మూవీ కూడా చేస్తున్నాడు. SVC59 ప్రాజెక్ట్‌గా వస్తున్న ఈ సినిమా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది.

# దళపతి 69 భగవంత్ కేసరి సినిమాకు రీమేకా ??



మూవీ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ): 30 ఏళ్ళ కెరీర్.. 68 సినిమాలు.. లెక్కపెట్టలేని క్రేజ్.. అంతులేని ఇమేజ్.. కోట్లాది మంది అభిమానం అన్నింటికీ ఫుల్ స్టాప్ పడే సమయం ఆసన్నమైంది. ఈ మధ్యే తన చివరి సినిమా అనౌన్స్‌మెంట్ ఇచ్చారు దళపతి విజయ్.ఎన్నికల్లో పోటీ చేసే ముందే ఇంకొక్క సినిమా చేయబోతున్నారీయన. అదే ఇప్పుడు సెట్స్‌పై ఉంది. మన దగ్గర పవన్ కళ్యాణ్ సినిమాల కోసం అభిమానులు ఎలా వేచి చూస్తున్నారో.. తమిళనాట విజయ్ ఫ్యాన్స్ కూడా అలాగే వెయిట్ చేస్తున్నారు. ఈ ఇద్దరికి కామన్ పాయింట్ రాజకీయాలు. కాకపోతే ఇక్కడ పవన్ రాజకీయాల్లో ఉంటూ.. కుదిరినపుడు సినిమాలు చేస్తున్నారు. అక్కడ విజయ్ మాత్రం అన్నీ పూర్తిచేసాకే రాజకీయం చేస్తానంటున్నారు. గతేడాది తమిళ వెట్రి కళగం పార్టీ ప్రకటించారు విజయ్.ఈ పార్టీకి ఎన్నికల సంఘం నుంచి గుర్తింపు కూడా వచ్చింది. 2026 తమిళనాడు ఎన్నికల్లో అన్ని స్థానాల నుంచి అసెంబ్లీకి పోటీ చేయనున్నారు విజయ్. ఈలోపు ఒక్క సినిమా మాత్రం చేస్తున్నారు.ప్రముఖ కన్నడ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ విజయ్ చివరి సినిమాను నిర్మిస్తుంది. ఇది భగవంత్ కేసరి రీమేక్ అని తెలుస్తుంది. విజయ్ 69 భగవంత్ కేసరి రీమేకా అనే అనుమానాలు ఇన్నాళ్లూ ఉండేవి కానీ కచ్చితంగా ఇది రీమేకే అని క్లారిటీ వచ్చిందిప్పుడు.విజయ్ ఇమేజ్‌కు తగ్గట్లు ఈ కథను మారుస్తున్నారు దర్శకుడు హెచ్ వినోద్. పదేళ్లుగా రీమేక్స్ చేయడం మానేసిన విజయ్.. చివరి సినిమా కోసం రీమేక్ కథ తీసుకోవడం ఆసక్తి రేకెత్తిస్తుంది.

# కోనసీమ కొబ్బరాకులా మెరిసిన బిగ్ బాస్ బ్యూటీ.. దుమ్మురేపిన దివి



మూవీ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ) :బిగ్ బాస్ రియాల్టీ షో తర్వాత చాలా మంది క్రేజ్ తెచ్చుకున్నారు. వారిలో దివి వైధ్య ఒకరు. ఈ అమ్మడికి నెట్టింట విపరీతమైన క్రేజ్ వచ్చింది. నిజానికి బిగ్ బాస్ షో తో ఈ అమ్మడికి మంచి ఫాలోయింగ్ వచ్చేసింది. తన ఆటతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ చిన్నది. రోజు రోజుకు ఈ ముద్దుగుమ్మను అభిమానించేవారి సంఖ్య పెరిగిపోయింది. దీంతో నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్లను కవ్విస్తుంది దివి. తన గ్లామరస్ ఫొటోలతో సోషల్ మీడియాను షేక్ చేస్తుంది. ఓ రేంజ్ లో అందాలతో అదరగొడుతుంది ఈ బ్యూటీ. ఎప్పటికప్పుడు ట్రెడిషనల్, గ్లామర్ మోడ్రన్ ఫోటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి. ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరో వైపు సోషల్ మీడియాలో క్రేజ్ పెంచుకుంటుంది. రెగ్యులర్ గా దివి ఫోటోలు షేర్ చేస్తూనే ఉంది. సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన మహర్షి సినిమాలో చిన్న పాత్రలో కనిపించింది. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించింది. కానీ అంతగా గుర్తింపు రాలేదు. బిగ్ బాస్ షో తర్వాత దివికి మరిన్ని ఆఫర్స్ వచ్చాయి. అలాగే సోషల్ మీడియాలోనూ ఆకట్టుకుంటుంది. తాజాగా మరోసారి తన ఫొటోలతో మత్తెక్కించింది ఈ ముద్దుగుమ్మ. ఎర్ర చీరలో వయ్యారాలు ఒలకబోస్తూ కుర్రాళ్లను కవ్వించింది. నడుము అందతో కుర్రాళ్ళ గుండెలను నలిపేస్తోంది దివి. ఈ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నాడు.

# ఆ హీరోను ప్రేమించి.. కెరీర్ పాడు చేసుకున్న హీరోయిన్



మూవీ న్యూస్ , 20 జనవరి (క్రాంతిన్యూస్ ): డైరెక్టర్ దశరథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2003లో విడుదలై మంచి రెస్పాన్స్ అందుకుంది. ఈ చిత్రంలో నితిన్ జోడీగా నిఖిత కథానాయికగా నటించింది. ఈ సినిమాలో కథానాయికగా నటించిన నిఖిత తుక్రాల్..అందం, అభినయంతో కట్టిపడేసింది. సంబరం మూవీ తర్వాత నిఖితకు తెలుగులో మంచి ఆఫర్స్ వచ్చాయి. ఆ తర్వాత వేణు నటించిన కళ్యాణ రాముడు సినిమాతో మరో సక్సెస్ అందుకుంది. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయిన తనదైన నటనతో ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయింది. పంజాబీ కుటుంబంలో పుట్టిన నిఖిత..2002లో హాయ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో అనేక చిత్రాల్లో నటించింది. కేవలం హీరోయిన్ గానే కాకుండా సాంగ్స్, క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ కనిపించింది. కన్నడ బిగ్ బాస్ సీజన్ 1లో పాల్గొని రన్నరప్ గా నిలిచింది. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే కన్నడ స్టార్ హీరో దర్శన్ తో ప్రేమలో పడింది. అప్పటికే దర్శన్ కు పెళ్లై బాబు కూడా ఉన్నాడు. అయితే వీరిద్దరి ప్రేమ గురించి తెలుసుకున్న దర్శన్ భార్య తన భర్తకు దూరంగా ఉండాలని నిఖితకు వార్నింగ్ ఇచ్చింది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com